# ఎమ్మెల్సీ పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి




16లో.. జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 27, ఫిబ్రవరి 2025 16 పేజీలు



## మారు మ్రోగిన
# కాళేశ్వర క్షేత్రం...

- పులకించిన త్రివేణి సంగమం..
- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం
- కన్నుల పండువగా శుభానంద-ముక్తీశ్వర స్వామి కళ్యాణం
- పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు
- స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు

2లో..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో: శివనామ స్మరణతో కాళేశ్వర క్షేత్రం పులకించింది. మహాశివరాత్రి వేడుకలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం, కోటగుళ్లు, నైనగుళ్ళుతో పాటు ఇతరత్రా శైవక్షేత్రాలు అలరారాయి. పరమ శివుడి స్మరణలో భక్తులు తరించారు. జిల్లా వ్యాప్తంగా మహ శివరాత్రి వేడుకలు బుధవారం కన్నుల పండువగా జరిగాయి. వేకువ జామునే భక్తులు శివాలయాలకు తరలివెళ్లారు. అర్చనలు, అభిషేకాలతో పూజలు చేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. ప్రసిద్ధి గాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఉదయం 10గంటలకు మంగళవాయిద్యాలతో దీపారాధన, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం రక్షాబంధనం, దీక్షా వస్త్రధారణ రుత్విగ్వరణం మృత్సంగ్రహణము, దేవతారాధన నవకలశారాధన, నవగ్రహారాధనము, మండప దేవతారాధన, వృషభ ధ్వజారోహనం కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 4గంటలకు అగ్ని ప్రతిష్ట రుద్రహవనము, రాత్రి 8గంటలకు ఊరేగింపు, ఎదురుకోలు సేవ, రాత్రి 8:30నిమిషాలకు ప్రసిద్ధి కళాకారులచే భక్తి సంగీత కార్యక్రమాలు జరిగాయి.

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు అంతా సిద్ధం....

ఓటుకు రూ.2వేల నుంచి రూ.5 వేల వరకు ఇచ్చేందుకు ప్రణాళికలు



2లో..

## ఎమ్మెల్సీ ఎన్నికలు
# ఉపాధ్యాయుల్లో ఉత్సాహం..

హన్మకొండ బ్యూరో, (ప్రభాత వార్త) :

ఉపాధ్యాయ. ఎమ్మెల్సీ ఎన్నికల తరుణంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులంతా పండుగ వాతావరణంలో సేద తీరుతున్నారు. పార్టీలు, విందులు, దావత్ విత్ దార్లతో ఎంజాయ్ చేస్తున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తతంగాలు సాధారణ ఎన్నికలను తలదన్నేలా సాగుతున్నాయి. ఉపాధ్యాయ, అధ్యాపకుల సంఘాల వారిగా, సామాజిక వర్గాల వారిగా సుక్క, ముక్కతో అలరారుతున్నారు. అయితే కొంత మంది ఉపాధ్యాయులు గ్రూపులుగా చేరి నేరుగా అభ్యర్థుల అంతరంగీలకులను సంప్రదిస్తూ ఓటుకు ఎంత ఇస్తారో అడుగుతున్నట్లు తెలుస్తోంది. టీచర్ ఎమ్మెల్సీ ఓటుకు రూ.5 వేలు ఇస్తున్నట్లు ప్రచారం సైతం జోరుగానే సాగుతోంది. అయితే సమాజానికి మార్గదర్శనంగా ఉండాల్సిన పంతుళ్లు. ఈ విధంగా వ్యవహరిస్తుండటం పట్ల అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఎన్నికల్లో గెలిచి శాసనమండలిలో కాలు పెట్టాలనే ఆశతో అభ్యర్థులు ఓటర్ల కు నోట్ల ఎర వేస్తున్నట్లు ప్రచారం జోరందు కుంది.



2లో..

## పెట్టుబడి ఎక్కువ..
# రాబడి తక్కువ



నర్సంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : ఎర్ర బంగారం మా ఇంట సిరులు కురిపిస్తుందనే ఆశతో రైతులు ప్రతి యేడు మిర్చి పంటను సాగుచేస్తుంటారు. కాని ప్రతికూల పరిస్థితులతో మిర్చి రైతులు మూడేళ్లుగా నష్టాలను చవ్వి చూస్తూ ఆర్థికంగా కృంగి పోతున్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నప్పటికి రైతుల గురించి ఆలోచించే నాధుడే కరువయ్యాడు. రాష్ట్రంలోనే నర్సంపేట ఏరియా మిర్చి పంట సాగుకు పేరుపొందింది. దశాబ్ధాల కాలం నుంచి ఈ ప్రాంత రైతులు సుగంద ద్రవ్య పంటలైన మిర్చి సాగును ఎంతో అధికంగా ఇష్టపడుతుంటారు.ఒకప్పుడు మిర్చిపంటతో ఆర్థిక లాభాలు గడించిన రైతులు ఈ పంటను ప్రతి సంవత్సరం సాగు చేస్తు తమ సాంప్రదాయ పంటగా భావిస్తుంటారు. ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గంలో వరి, పత్తి, మిర్చి, పసుపు, వేరుశనగ, మొక్కజొన్న పంటలను సాగు చేస్తుంటారు.

- ఎర్ర బంగారంతో నిండా మునిగిన రైతులు
- మూడేళ్లుగా వరుస నష్టాలు
- రైతుల క్షేమం పట్టని పాలకులు

# మారు మ్రోగిన కాళేశ్వర క్షేత్రం...



మొదటిపేజీ తరువాయి

సాయంత్రం 4:35నిమిషాలకు శ్రవణా నక్షత్రయుక్త కర్కాటకలగ్న మందు శ్రీ ముక్తీశ్వర-శుబానందలకు కళ్యాణ మహోత్సవము, లక్షతారోపణము చేశారు. రాత్రి 12గంటలకు ఋత్వికులు లింగోద్భవ పూజ, అనంతరం చండి, కాళరాత్రి హోమము నిర్వహించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో మహశివరాత్రి మహోత్సవం అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు తెలుగు రాష్ట్రాల నుండే గాక మహరాష్ట్ర, ఛత్తీస్ఘడ్ రాష్ట్రాల నుండి వేలాది మందిగా కాళేశ్వరంకు తరలి వచ్చి మూడు నదుల కలయిక ముచ్చటైనా త్రివేణి సంగమ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి సైకిత లింగాలతో మొక్కులు చెల్లించుకొని గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపతి స్నానాలు చేసి గోదావరి మాతకు దీపాలు వదిలారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ఆలయానికి చేరుకొని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారికి పాలాభిషేకాలు శ్రీ శుభానంద(పార్వతి) అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని పలు ప్రముఖులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. వారిని దర్శనం అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందజేశారు. అర్ధరాత్రి లింగోద్భవ పూజకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి దర్శించుకున్నారు. భక్తులు జాగరణతో పాటు ఉపవాస దీక్షలను నియమ నిష్టలతో పాటించారు. ఆలయం ఆవరణలో రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పోలీసు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ పార్కింగ్ స్థలాల వద్ద వాహనాల పార్కింగ్‌ను చేయించారు. మహశివరాత్రి సందర్భంగా కాళేశ్వరంలో శ్రీ శుభానంద-ముక్తీశ్వరుల కళ్యాణం వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. ఆనావాయితీ ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈఓ కార్యాలయం నుంచి ముత్యాల తలంబ్రాలను తలపై పెట్టుకొని కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. అనంతరం కళ్యాణ మండపంలో ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా కళ్యాణతంతు జరిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. కళ్యాణాన్ని వీక్షించడానికి భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను చేశారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.



ఈప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున పటుటన వస్త్రాలు సమర్పించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు రవాణా, తాగునీటి సౌకర్యం, అత్యసవర వైద్య సేవలు, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఏర్పాట్ల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎస్.మహేష్, అర్చకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలు

# ఉపాధ్యాయుల్లో ఉత్సాహం...

మొదటిపేజీ తరువాయి

ఓటర్లు పరిమిత సంఖ్యలో ఉండటంతో, అభ్యర్థుల అనుయాయులు ఓటర్లను నేరుగా కలిసి బేరాలు కుదుర్చు కుంటున్నట్లు తెలుస్తోంది. పంతుళ్లలో ప్రభావంతమైన వ్యక్తులను గుర్తించి వారిని మచ్చిక చేసుకొని వారి ద్వారా డబ్బులు పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసేందుకు ఇప్పటికే ఓ ప్రధాన పోటీదారు తమ సంఘ నాయకులకు డబ్బుల చేరవేసినట్లు ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. పరిస్థితిని బట్టి ఓటుకు రూ.2వేల నుంచి రూ.5 వేల వరకు ఇచ్చేందుకు ప్రణాళిలు రూపొందించు కుంటున్నట్లు ఓ ఉపాధ్యాయ సంఘం నేత చెప్పారు. మొదటిసారిగా ప్రైవేటు విద్యాసం స్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఓటు హక్కు కల్పించడంతో అభ్యర్థు లు నేరుగా ఆయా యాజమాన్యాలను సంప్రదిస్తూ వారికి తాయిళాలు అందజేస్తూ గంప గుత్తగా ఓట్లు వేయించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తుంది. మొత్తంగా ఈసారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ మద్యం, మనీ ప్రముఖ పాత్ర పోషిస్తుందనే అభిప్రాయాలను ఉపాధ్యాయ, అధ్యాపక వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

### టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు అంతా సిద్ధం....

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు 27వ తేదీన ప్రభుత్వం సెలవు కూడా ప్రకటించింది. మొత్తం ఉమ్మడి వరంగల్ జిల్లాలో 11,355 మంది ఓటర్లు ఉండగా, 76 పోలింగ్ బూత్లను ఏర్పాటు చేశారు. వీరిలో పురుషులు 6,886, మహిళలు 4,469మంది ఓటర్లు ఉన్నారు. అయితే అధ్యధికంగా 5,215 ఓట్లు హనుమకొండ జిల్లా, 2,352 ఓట్లు వరంగల్ జిల్లాలో ఉన్నాయి. అలాగే జనగామలో 1002 ఓట్లు, మహబూబాబాద్ జిల్లాలో 1,663మంది ఓటర్లు, ములుగు జిల్లాలో 628మంది, భూపాలపల్లి జిల్లాలో 329మంది, సిద్ధిపేట జిల్లాలో 166 మంది ఓటర్లు ఉన్నారు. అయితే అత్యధిక ఓట్లు హనమకొండ, వరంగల్ నగరంలోనే ఉండటంతో అభ్యర్థుల ప్రచారం మొత్తం వరంగల్ కేంద్రంగా జరిగింది. పూర్వ కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్న భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహదేవపూర్, పలిమెల, మహముత్తారం, మల్హర్ మండలాల్లో ఉపాధ్యాయ ఓట్లు 83, పట్టభద్రుల ఓట్లు 2,483 ఉన్నాయి. అలాగే హనుమకొండ జిల్లా పరిధిలోని కమలాపూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో ఉపాధ్యాయ ఓట్లు 166. పట్టభద్రుల ఓటర్లు 4,585 మంది ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 27వ తేదీన పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తుంది.

# పెట్టుబడి ఎక్కువ... రాబడి తక్కువ

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోనే నర్సంపేట మిర్చికి అధిక ప్రాధాన్యత ఉండటం ఒక ఎత్తు అయితే నాణ్యమైన పంట పండుతుందనే పేరు ఉంది. మిర్చి పంట సాగులో ఈ ప్రాంత రైతులు ఎన్నో మెలుకువలను పాటిస్తూ ఎంతో అనుభవాన్ని గడించారు. ముఖ్యంగా సన్న రకం(తేజా), దొడ్డు రకం(చపాట)లు సాగు చేస్తుంటారు. మూడు సంవత్సరాల నుంచి ప్రకృతి వైపరిత్యాలతో పాటు తెగుళ్లను ఎదుర్కొంటూ ఎంతో కొంత దిగుబడి సాదిస్తున్నప్పటికి ధర లేక ఆర్థిక నష్టాలకు గురవుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం దొడ్డు రకం(చపాట)కు క్వింటాల్‌కు రూపాయలు లక్ష పైనే పలికింది. అదేవిధంగా సన్న మిర్చికి రూ. 20వేల ధర పలికింది. దీంతో మిర్చి పంట ఎంతో ఆశాజనకమని భావించిన రైతులు ఆపంటను సాగుపైనే మక్కువ పెంచుకున్నారు. అయితే మార్కెట్‌లో వస్తున్న ఒడిదొడికుల వలన గత రెండు సంవత్సరాల నుంచి మిర్చి పంటకు ధరలు పడిపోవడంతో పెట్టిన పెట్టుబడి రాక రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. ప్రతి సంవత్సరం ధర కలిసిరాకుండా పోతుందనే ఆశతో మిర్చి పంట సాగు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఏడాది కూడా నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా 7226 ఎకరాలలో పంట సాగు చేశారు. మండలాల వారిగా చూస్తే నర్సంపేట మండలం 2200 ఎకరాలు, దుగ్గొండి మండలం 1137 ఎకరాలు, నల్లబెల్లి మండలం 2200 ఎకరాలు, ఖానాపురం 400 ఎకరాలు, చెన్నారావుపేట 1277 ఎకరాలు, నెక్కొండ 162 ఎకరాలలో సాగు చేశారు దీనిలో 30 శాతం వరకు దొడ్డు రకం చపాట మిర్చి సాగవుతుంది. ఖరీఫ్ మొదలుకొని మిర్చి విత్తనాలు కొనుగోలు చేసి నారును దక్కించడానికి ఎన్నో కష్టాలు పడుతూ పంట నాటినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు మిర్చిపంటను కంటికి రెప్పలా చూసుకుంటారు. ఎప్పటికిప్పుడు చీడపీడల నివారణ కోసం రకరకాల పురుగుమందులు వాడుతుంటారు. అయితే గత మూడు సంవత్సరాల నుంచి తెగుళ్ల, పురుగులతో పాటు కొత్త రకమైన తామెర పురుగు(పూతల పురుగు) ఆశించి మిర్చి పంటనంత నాశనం చేస్తుంది. ఎన్ని ప్రతి కూల పరిస్థితులు వచ్చినా ఎలాగైనా అధికంగా దిగుబడిని సాధించాలనే రైతుల ప్రయత్నాలు విఫలం అవుతూనే ఉన్నాయి. ఎన్ని రకాల ముందులు పిచికారి చేసినా తామెర పురుగు నివారణ కాకపోవడంతో మిర్చిపంటలన్ని చేతికచ్చే సమయంలో చీడ పీడల భారిన పడి దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది. ఒకప్పుడు ఎకరాకు 20 క్వింటాళ్లకు పైన దిగుబడి అయితే గత మూడు సంవత్సరాల నుంచి ఎకరాకు ఐదు క్వింటాళ్ల లోపు మాత్రమే దిగుబడి వస్తుంది. పెట్టుబడి మాత్రం ఎకరాకు రూ.లక్ష పైన దాటుతుంది. చేతికి వచ్చిన పంటను అమ్ముకుందామంటే మార్కెట్‌లో ధర లేకపోవడంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. పంటనుల అధిక ధరకు విక్రయించడం కోసం లారీలలో లోడ్ చేసుకొని అంతర్జాతీయ మార్కెట్ అయిన ముంబాయి, అహ్మదాబాద్, డిల్లీ, గోండ్యాన, నాగపూర్ లాంటి మార్కెట్‌లకు తరలించి నెలల తరబడి బయటి రాష్ట్రాలలో ఉండి పంటను అమ్ముకొని వస్తుంటారు. ఆసియా ఖండంలోనే రెండో పెద్ద మార్కెట్‌గా పేరుపొందిన ఎనుమాముల మార్కెట్‌లో గత రెండు సంవత్సరాల నుంచి మిర్చి పంటల ధర పడిపోవడం వల్ల ధరపెరిగాకే పంట ఉత్పత్తులను అమ్ముకుంటామనే ఆలోచనతో పంటను కోల్డ్



స్టోరేజిలలో నిల్వ ఉంచుతున్నారు. అష్ట కష్టాలు పడి ఎంతో కొంత దిగుబడి వచ్చిన పంటను అమ్ముకుందామంటే ఎన్నో అవరోదాలను ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం నష్టం వచ్చినప్పటికి రైతులు మాత్రం మిర్చిపంట సాగును వీడటం లేదు. అయితే రైతులకు మంచి ధరను కల్పించాల్సిన పాలకులు ఏమాత్రం పట్టించుకోక పోవడం వల్ల రైతు నష్టపోతూనే ఉన్నారు. మిర్చి పంట సాగు కోసం రైతులకు అవగాహన కల్పించి వారి క్షేమం కోసం కృషి చేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత మూడేళ్లుగా తామెర పురుగు విపరీతంగా వస్తున్నప్పటికి దాని నివారణ చర్యలు చేపట్టలేక పోయారు. మూడు సంవత్సరాల క్రితం హైదరాబాద్, డిల్లీ, బెంగుళూరు నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు నర్సంపేట ప్రాంతంలో మిర్చి పంటలను పరిశీలించి తామెర పురుగు ఉధృతిని గుర్తించారు. ఇట్టి పురుగులను సేకరించి ల్యాబ్‌లలో పరీక్షలు చేసి ఆరు నెలల అనంతరం పురుగు నివారణకు చర్యలు ఏమి లేవని చేతులెత్తేసి రైతులు మిర్చి పంట సాగు చేయవద్దని ఉచిత సలహా ఇచ్చారు. ఏ పంట పండించిన పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో మిర్చి పంటతోనే తమ బ్రతుకులు మారుతాయని ఎర్ర బంగారం మా ఇంట సిరులు కురిపిస్తుందన్న ఆశతో ఒక యేడు కాకపోతే మరో ఏడు కలిసిరాదా అనే ఆశ నమ్మకంతో రైతులు పంటలను సాగు చేస్తూనే ఉన్నారు. ఈ సంవత్సరం మిర్చి దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. దీనికి తోడు ధరలు అమాంతం తగ్గిపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు.. ప్రస్తుతం మార్కెట్‌లో సన్నమిర్చికి క్వింటాల్‌కు రూ.13వేలకు మించింది లేదు. అదేవిధంగా చపాట మిర్చికి రూ. 15వేలు మించింది లేదు. దీంతో రైతులకు పంట కోత కూల్లు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా కూలీల కొరత అధిక ఉండటంతో ఈ ప్రాంత రైతులు బయటి ప్రాంతాల నుంచి కూలీలను వాహనాల్లో తీసుకొచ్చి పంటను కోయిస్తున్నారు. దీంతో కూలి రేట్లు పెరగడం, రవాణా చార్జీలు తోడు కావడంతో పంట కోసిన కూల్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి రైతులను ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం, కనీసం మిర్చి రైతుల గురించి ఆలోచించక పోవడం మరి దారుణంగా ఉంది. కంటి తుడుపుగా కేంద్ర ప్రభుత్వం మిర్చికి క్వింటాల్‌కు 11700 మద్దతు ధర ప్రకటించిందే తప్పా ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదు. క్వింటాకు రూ.20వేల పైనే రైతుకు గిట్టుబాటు కలుగుతుంది. కొంత మంది రైతులు మిర్చిని అధిక ధరకు అమ్ముకోవాలనే ఉద్దేశంతో పంటనంతా కోల్డ్ స్టోరేజిలలో నిల్వ ఉంచారు. అధికారుల అలసత్వం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల ప్రతి యేడు నష్టపోతున్నాడే తప్పా లాభాలు వచ్చిన పరిస్థితి లేదు. దీంతో నర్సంపేట నియోజకవర్గంలో మిర్చి రైతుల పరిస్థితి గందరగోళంగా తయారైందని చెప్పవచ్చు ఇప్పటికైనా పలకులు మిర్చి రైతులను ఆదుకునేందుకు తగిన చర్యలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

### -క్వింటాకు 20వేల మద్దతు ధర ప్రకటించాలి (రైతు చంద్రమౌళి)....



మూడు సంవత్సరాలుగా మిర్చి పంటకు ధరలు లేక మిర్చి రైతులు ఎంతో నష్టపోతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చికి కనీసం క్వింటాల్‌కు రూ.20వేల మద్దతు ధర ప్రకటించాలని రైతు చంద్రమౌళి కోరుతున్నారు. మిర్చి పంట సాగు చేసి అధికంగా లాభాలు పొందాలని ఎంతో కష్టపడుతున్నప్పటికి ధర లేకపోవడంతో ప్రతి సంవత్సరం తీవ్ర నష్టానికి గురవుతున్నామన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి మిర్చి పంటకు ఆశించిన మేర ధర లేకపోవడంతో నష్టాన భారిన పడుతున్నామంటున్నారు. కొద్దో గొప్పో వచ్చిన దిగుబడిని అధిక రేటుకు విక్రయించుకోవాలని కోల్డ్ స్టోరేజిలలో నిల్వ ఉంచామన్నారు. ఇప్పటికైనా పాలకులు మిర్చికి కనీస మద్దతు ధర 20వేలకు పెంచాలని కోరారు.

### -తామర పురుగు నివారణకు చర్యలు శూన్యం (రైతు ఒద్దుల రఘుపతి)....



మూడు సంవత్సరాల నుంచి ప్రకృతి వైపరిత్యాలు చీడపీడలతో మిర్చి రైతులు సతమతం అవుతుంటే కొత్తగా ఆశించిన తామర పురుగు(పూతల పురుగు)ను నివారించడంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పూర్తిగా విఫలమయ్యారని దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన ఒద్దుల రఘుపతి అనే రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఎన్నో సంవత్సరాల నుంచి మిర్చి పంట సాగు చేస్తూ చీడపీడల భారి నుంచి పంటను రక్షిస్తూ ముందుకు పోతున్న తరుణంలో గత మూడు సంవత్సరాల నుంచి మిర్చి పంట పూతలో తామెర పురుగు ఆశించి పంటంగా నశనమై దిగుబడులు పడిపోయాయని తెలిపారు. డిల్లీ, బెంగుళూరు, హైదరాబాద్ నుంచి వచ్చి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు తామెర పురుగు నివారణకు మందులు లేవని మిర్చి తోట సాగును మానుకోవాలని ఉచిత సలహాలు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఏ పంటలు పండించిన రైతులకు తగిన పెట్టుబడులు రావడం లేదని దీంతో మిర్చి పంట సాగుచేస్తేనే అధిక లాభాలు పొందాలనే ఆశతో ఎన్ని ఆటంకాలు ఎదురైనా మిర్చిపంటను సాగు చేస్తున్నామని తెలిపారు. రైతులకు మంచి సలహాలు సూచనలు ఇచ్చి చీడపీడల నుంచి రక్షణ కల్పించాల్సిన శాస్త్రవేత్తలు పట్టించుకునే పరిస్థితి లేకపోవడం విడ్డూరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# పాలకుర్తి దేవరప్పుల సాగునీటి కొరత తీర్చిన ఎమ్మెల్యే

**ఫోన్లో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి 4ఎల్ ద్వారా నీటి సరఫరా**

రాయపర్తి ప్రభాతవార్త

ఫిబ్రవరి 26.పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సి రెడ్డి గారి. ఆదేశాలను వెంటనే పాటించిన ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, స్థానిక రైతుల సమస్యలను సమీక్షించారు. పాలకుర్తి, దేవురప్పుల పరిధిలోని రైతులు సాగు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, తక్షణమే సాగునీరు విడుదల చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు.అధికారులను కోరారు.ఎమ్మెల్యే గారి, ఆదేశాలతో రైతుల పరిస్థితిని గమనించిన ఇరిగేషన్ శాఖ అధికారులు, 4ఎల్ ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇది పాలకుర్తి, దేవురప్పుల ప్రాంతాల్లోని రైతులకు సాగు అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడుతుంది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సి రెడ్డి గారు మాట్లాడుతూ. రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిబద్ధంగా ఉంది. తక్షణమే నీరు విడుదల చేయించడం ద్వారా రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా వ్యవసాయ పనులు కొనసాగించగలరు" అని అన్నారు.రైతులు హర్షం ఈ తక్షణ చర్య వల్ల పాలకుర్తి మరియు దేవురప్పుల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సాగు నీరు అందించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గారికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.రైతుల సంక్షేమానికి ఎమ్మెల్యే గారు మరియు ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటారనే మరోసారి రుజువైంది పాలకుర్తి నియోజకవర్గంలో సాగు నీటి సమస్య తక్షణమే పరిష్కరించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**పూజలు చేసిన ఎమ్మెల్యే నాయిని దంపతులు**

**ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని**

*ఫిబ్రవరి 26, ప్రభాతవార్త బాలసముద్రం :*

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య, పశ్చిమ నియోజకవర్గ



ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, వారి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె, అల్లుడు డాక్టర్ గోదా విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సమేతంగా నగరంలోని వేయి స్తంభాల శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని, శ్రీ సిద్దేశ్వర స్వామి దర్శించుకొని ,అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ మహా శివరాత్రిని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

# శివరాత్రి సందర్భంగా భక్తులతో హోరెత్తుతున్న ఎర్రబెల్లి శ్రీ శంభు లింగేశ్వర స్వామి శివాలయం

*వేలేరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త.*

ఈరోజు ఎర్రబెల్లి గ్రామంలో శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో



శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అట్టహాసంగా నిర్వహించడం జరిగింది ఇందులో గ్రామ ప్రజలందరూ పాల్గొని శివుడికి మరియు పార్వతికి కళ్యాణ బట్టలను సమర్పించి మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది గ్రామ ప్రజలు శివరాత్రి సందర్భంగా వారు వారి కోరికలను నెరవేర్చటానికి గాను ఉపవాస దీక్షలు చేస్తూ స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం జరిగింది.

# ఇదేందయ్యా పోలీసు..!

**- కుర్చీలో కూర్చొని ఎంపీడీవోను నిలబెట్టిన వైనం..!!**

*పాలకుర్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*

జిల్లా పాలకుర్తిలోని సోమేశ్వరాలయంలో మహా శివరాత్రి జాతర వైభవంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా పాలకుర్తి ఎంపీడీవో ఆవుల రాములు, మండల కార్యదర్శి వెంకటేశ్వర చారి విధులకు వెళుతుండగా.. ఓ పోలీసు అధికారి అడ్డుకున్నారు. అరగంటపాటు మండల స్థాయి అధికారిని ఎండలో నిలబెట్టారు. అంతేకాక ఆ పోలీసు కుర్చీలో కూర్చొని ఎంపీడీవోని విధులకు వెళ్ళనీయకుండా అడ్డుపడ్డారు. విధులకు వెళ్లాలని ఎంపీడీవో ఆయనతో ఎంత సేపు చెప్పిన వినకుండా బారికేడ్లు తొలగించలేదు. వాహనాలను అనుమతించే ప్రసక్తే లేదని కరాకండిగా చెప్పి కూర్చున్నారు. మండల స్థాయి అధికారుల వాహనాలను కూడా వెళ్ళనీయకుండా అడ్డుకోవడం పై సామాజిక మాధ్యమాలలో ఈ అంశం చక్కర్లు కొడుతోంది. చివరకు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఆ పోలీస్ ను మందలించారు. ఇతర చోట ఆయన డ్యూటీని బదిలాయించారు.



# గో వృషభ కల్యాణం కమనీయం..

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*

కల్యాణం... కమనీయమంటారు పెద్దలు పచ్చని పందిళ్లు.. ముత్యాల తలంబ్రాలు, వేద మంత్రాలు, భాజా భజంత్రీలు, కన్యాదానం, మాంగళ్యధారణ ఇలా... వివాహం ప్రతిఒక్కరి జీవితంలో కలకాలం గుర్తుండిపోతుంది. అయితే అన్నింటి కంటే భిన్నంగా సనాతన ధర్మం ప్రకారం లక్ష్మీదేవి స్వరూపం గోమాత కల్యాణం జరిగితే అది మధురానుభూతే. గోమాత సారణ కల్యాణోత్సవం బుధవారం ఉదయం శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి మండపంలో అత్యంత వైభవంగా జరిగింది.లోక కల్యాణం, పశు సంపద వృద్ధి కోసం వెంకటాయపాలెంలో బుధవారం గో వృషభ కల్యాణం నిర్వహించారు.శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం వ్యవస్థాపకులు ఎద్దు ప్రభాకర్ ఆలయం వద్ద శాస్త్రోక్తంగా రుత్వికులు మైలవరపు మృత్యుంజయ శాస్త్రి బృందం గో వృషభ కల్యాణం జరిపించారు. ఎద్దు ప్రభాకర్ పెంచిన గోవుకు జన్మించినా గిత్తదూడకు ఆవుతో కల్యాణం రుత్వికులు జరిపించారు.



# శివరాత్రి సందర్భంగా వేయి స్తంభాల గుడిలో దాస్యం దంపతులు ప్రత్యేక పూజలు

*ఫిబ్రవరి 26, ప్రభాతవార్త బాలసముద్రం :*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ లోని ప్రసిద్ధ వేయి స్తంభాల దేవాలయ రుద్రేశ్వరుడికి మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆ పరమశివుడి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. అలాగే ఆరేపల్లెలోని హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరేపల్లెలోని గురుధామ్ లో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హనుమకొండ బస్టాండ్ వద్ద ఉన్న బ్రహ్మకుమారిస్ శాఖలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# పండుగపూట విషాదం..

**- కుటుంబ కలహాలతో బిడ్డతోపాటు బావిలోకి దూకిన తల్లి**

**- ప్రమాదంలో బిడ్డమృతి**

*జనగామ టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*

కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపం చెందిన తల్లి బిడ్డతోపాటు బావిలోకి దూకగా బిడ్డమృతిచెందడంతో మహాశివరాత్రి పండుగ పూట విషాదం నెలకొంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ మండలం గానుగుపహాడ్‌కు చెందిన ఆకుల రమేష్, తరిగొప్పుల మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఆకుల గౌరీప్రియలకు గత నాలుగేళ్లక్రితం వివాహమైంది. వీరికి రెండేళ్ల వయసుగల పాప ప్రగతి ఉంది. కాగా, కుటుంబ గొడవల మల్ల చాలాసార్లు పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడి సర్ది చెప్పినట్లు తెలిపారు. గొడవల విషయమై జనగామ పోలీస స్టేషన్‌లో కేసు కూడా నమోదై ఉందని తెలిసింది. ఈమధ్య ఎనిమిది నెలల క్రితం భార్యాభర్తలు ఇద్దరు గ్రామంలో కలిసి ఉంటున్నారని, మంగళవారం మరల భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో మనస్థాపం చెందిన భార్య గౌరిప్రియ తన కుమార్తె ప్రగతిని తీసుకొని వెళ్లి గాను గుపహాడ్ గ్రామ పరిధిలోగల బావిలో దూకగా చుట్టుపక్కల రైతులు గమ నించి దూకి ఇరువురిని బయటకు తీసారు. కాగా పాప బావిలోనీరు తాగి మృతిచెందగా గౌరిప్రియను చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# పదినెలల పాపను కిడ్నాప్‌చేసిన జంట

*జనగామ టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*

పనిచేస్తున్న ప్రాంతంలో తోటి వారితో సన్నిహితంగా ఉంటూ వారి కుమార్తెతోపాటు యజమాని బైక్‌తోపాటు ఉడాయించిన జంట సంఘటన బుధవారం వెలుగుచూసింది. సంఘటనకు సంబంధించిన సీఐ పి.దామోదర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి.. చతిస్గడ్ ప్రాంతానికి చెందిన రామ్ జూల్ రజాక్ అనే వ్యక్తి తన కుటుంబంతో సహా కూలీపనికోసం పీఎల్‌జీ కన్వెన్షన్‌లో పనిచేస్తున్నారని, అతనికి ముగ్గురు పిల్లలు, పీఎల్‌జీ కన్వెన్షన్‌లోనే గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు, వీళ్ళు పని లోకి చేరిన మరుసటిరోజు ఖమ్మంకు చెందిన సురేష్ అతని భార్య ప్రేమలత కూడా పనిలోకి చేరారు. విరు కూడా రామ్ జూల్ రజాక్ జాన్ రజక్ యొక్క గుడిసెకు పక్కనే గుడిసే వేసుకొని, ఉండే వారని, రామ్ జూల్ రజాక్, సురేష్ వాళ్ళు స్నేహంగా ఉంటూ, రామ్ జుల్ రజాక్ పిల్లలతో ఆడుకుంటూ వారిని ప్రేమగా చూసుకునే వారని, అప్పుడప్పుడు రామ్ జుల్ రజాక్ యొక్క పదినెలల చిన్నపాప శివాని ని తీసుకొని బయటికి తీసుకువెళ్లేవారని, అలాగే మంగళవారం సాయంత్రం సురేష్ అతని భార్య కూరగాయలు తీసుకొని వస్తామని యజమాని టు వీలర్ బండిని తీసుకొని పాపతో సహావెళ్లి తిరిగి రాలేదు. వారి ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అని వస్తుందని ఈ విషయంపై జనగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

– జనగామలోని పీఎల్‌జీ కన్వెన్షన్ కన్‌స్ట్రక్షన్‌లో పనిలో చేరి చత్తీస్‌గడ్ ప్రాంతానికిచెందిన రామ్‌జుల్‌రజాక్ వ్యక్తితో పరిచయం ఏర్పర్చుకుని అతడి పదినెలల కుమార్తె శివాని ని తీసుకుని హీరో హెచ్‌ఎఫ్ డిలక్స్ ఎపి36 ఎవి 2790బైక్‌పై పరారైన సురేష్ ప్రేమలత అనే దంపతులు ఖమ్మం ప్రాంతానికి చెందిన వారమని చెప్పి ఉడాయించినట్లు వారి సమాచారం తెలిస్తే జనగామ సీఐ 8712685202 లేదా ఎస్ఐ–1 8712685259 / ఎస్ఐ–2 8712 685260 నంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

# శివాలయాల్లో ఎమ్మెల్యే పల్లా ప్రత్యేకపూజలు

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*

మహాశివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని రాంనగర్ (ఏద్దుగూడెం )శ్రీ రామలింగేశ్వర సహితశ్రీ సీతారామాం జనేయస్వామి దేవాలయాన్ని బుధవారం జనగామ ఎమ్మెల్యే డా. పల్లారాజేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామంలోని స్వయంభు లింగేశ్వరాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వామివారిని దర్శిం చుకున్నారు. అనంతరం శివాలయంలోని శివ లింగానికి అభిషేకాలు చేశారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, రైతు బందు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పిఎసిఎస్ వైఎస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టిమండల మహిళాఅధ్యక్షురాలు మద్దికుంటరాధరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు బొడిగెం చంద్రరెడ్డి,సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ బాలచందర్,నాయకులు వద్దేపల్లి మల్లారెడ్డి,కొండివెంకట్ రెడ్డి, అజీం, గోపిరెడ్డి, సిద్దిరాం రెడ్డి, గందమల్ల నరేందర్ నాయకులు పాల్గొన్నారు.




## చికిత్స పొందుతూ యువకుడు మృతి

చిట్యాల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :



మండలంలోని వెంచరామి గ్రామానికి చెందిన దాసరి రక్షిత్ కుమార్ (18) అనే యువ కుడు క్రిమిసంహారక మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన దాసరి రక్షిత్ కుమార్ తల్లిదండ్రులు గొడవ పడుతుండగా బయటకు వెళ్లి మద్యం సేవించి వచ్చినట్లు చెప్పారు. తండ్రి మందలించడంతో గత నెల 27న పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొ న్నారు. ఎంజీఎం అనంతరం కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 25 రక్షిత్ మృతి చెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడు తండ్రి యుగేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు

కాటారం (కాళేశ్వరం), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించడంతో పాటు పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, జగిత్యాల జిల్లా మాజీ జెడ్పీ వైఎస్ ఛైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు, బిఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

నర్మెట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగిపోయాయి. ఉదయం నుండే భక్తుల రాకతో ఆలయాలు కిటకిటలాడగా లింగస్వరూపంలోని బోలా శంకరుడికి భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి జాగరణ చేశారు. మండలకేంద్రంతో పాటు మచ్చుపాడు, హనుమంతపురం, అమ్మాపురం, వెల్దండలలోని ఆలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మచ్చుపాడు నాయుని గుట్టపై వెలసిన శ్రీ నాయినివెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని ఆలయ కమిటీ బుధవారం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణం గురువారం అర్చనలు ప్రత్యేక పూజలు, శుక్రవారం వన భోజనాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

## ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడిగా సోమేశ్వర్

రఘునాథపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :



రఘునాథపల్లి ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడిగా తుమ్మలపల్లి సోమేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఈ మేరకు రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయనను సభ్యులు ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మాధవిశెట్టి వరూధిని వ్యవహరించగా పలువురు ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు పర్యవేక్షకులుగా కూడా వ్యవహరించారు. వీరి సమక్షంలో నామినేషన్ల ప్రక్రియ అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు ఆయనతో పాటుగా పలువురికి ఈ కమిటీలో స్థానం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య ప్రతినిధులు సోమేశ్వరను అభినందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

-ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగాలి

-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 150మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు, సిబ్బంది కృషిచేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 16పోలింగ్ కేంద్రాల్లో 1663మంది ఓటర్లు ప్రశాంత తమ ఓటుహక్కును ప్రశాంతా వాతావరణంలో వినియోగించుకునేలా పోలింగ్ ప్రక్రియ మొదలు నుండి పూర్తి అయ్యే వరకు పోలింగ్ ప్రక్రియ మొదలు నుండి పూర్తి అయ్యేవరకు పోలింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా 163బిఎన్ఎస్ యాక్ట్(144సెక్షన్) అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల కేంద్రం నుండి 100మీటర్లు, 200మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కువమంది



గుంపులుగా తిరుగవద్దని, పార్టీ జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ప్రదర్శించవద్దన్నారు. మైకులు, లౌడ్‌స్పీకర్లు వాడరాదని, పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదన్నారు. మొబైల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు పేల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఓటుహక్కు కలిగిన ఉపాధ్యాయులు పోలీసులు సలహాలు, సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలన్నారు.

# శివలింగేశ్వర స్మరణతో మార్మోగిన శివాలయాలు

-శివాలయాన్ని సందర్శించిన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్‌రామ్‌రెడ్డి

-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

సంగెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సంగెం మండల కేంద్రంలోని సంగమేశ్వర దేవాలయంలో పాటు కుంటపల్లి, ఆశాలపల్లి, తీగరాజుపల్లి, కాట్రపల్లి, గవిచర్ల, చింతలపల్లి గ్రామాల శివాలయాల్లో ఉదయమే తెల్లవారు జామునుండి శివభక్తులు అధిక సంఖ్యలో వస్తుండటంతో భారులు తీరిన భక్తులతో దేవాలయాలన్ని కిటకిటలాడుతూ కనిపించాయి. శివరాత్రి రెండు రోజుల ముందే దేవాలయాలన్ని అలంకరించడంతో దేవాలయాలు రంగు రంగుల కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందుతూ భక్తులను ఎంతో అలరించాయి. సంగం మండల కేంద్రంలోని సంగమేశ్వర ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు అప్పె నాగేంద్రశర్మ, నాగార్జునశర్మల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న



బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 23న గణపతి నవగ్రహ హోమం, మూలమంత్రహవరణములతో ప్రారంభమైన బ్రహ్మోత్సవం మహాశివరాత్రి పర్వదినం రోజు ఉదయం తెల్లవారు జాము నుండే నాలుగున్నర నుండి 9గంటల వరకు గర్భగుడిలో అభిషేకాలు నిర్వహించగా ఆలయ ఆవరణంలో ఉన్న మంచు ఉపలింగమునకు ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సర్వదర్శనాలు కల్పించారు. ఇందులో 11గంటలకే మహిళా భక్తులకు ప్రత్యేకంగా కుంకుమార్చనలు జరిపించి గర్భగుడిలోకి శీఘ్రదర్శనం కల్పించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో సాయంత్రం ఆరు గంటల నుండి రాత్రి 12గంటల వరకు ఉపవాస జాగరణల భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లింగోద్భవ సమయంలో శివదీక్ష స్వాములతో అభిషేకం జరిపించారు. రాత్రి 12.30 నిమిషాలకు గంగా భవాని సమేతంగా సంగమేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా అర్చక స్వాములు నాగేంద్రశర్మ, నాగార్జున శర్ములు నిర్వహించారు. ఈ కళ్యాణ తంతును భక్తులు ఎంతో ఆనందోత్సవాలతో తిలకించారు. కాట్రపల్లి, కుంటపల్లి, సంగెం మండల కేంద్రంలోని సంగమేశ్వర దేవాలయం చింతపల్లిదేవాలయాల్లో వరంగల్ జిల్లా కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్‌రామ్‌రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్‌లు ఈ దేవాలయాన్ని సందర్శించి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాట్రపల్లి ఆలయ చైర్మన్ గోగుల రాజేందర్‌రెడ్డి కుంట పల్లి ఆలయ చైర్మన్ ఇందూరి శివారెడ్డి చింతపల్లి ఆలయ చైర్మన్‌లు వెంకటరెడ్డి- స్వర్ణలతను శాలువాలతో ఘనంగా సత్కరించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం రోజు ఆ పరమశివుని కటాక్షం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఉపవాస జాగరణలను భక్తి పారవశ్యంతో ఆచరిస్తున్న భక్తులకు ఆ పరమశివుడి ఆశిస్సులు ఉండాలంటూ సంగెం మండల ప్రజలకు శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, తాజా మాజీ సర్పంచ్ ఇండ్ల రవికుమార్, కే.మల్లికార్జున్, కోల రవీందర్, డి.సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, మాజీ ఎంపిపి కందకట్ల కలావతి, నాయకులు విలాసాగరం వెంకటేశ్వర్లు, వల్లంపట్ల సంపత్‌కుమార్, వల్లంపట్ల రమేష్, బట్టమేకల ఐలయ్య, కే.జగన్నథచారి, అప్పాల కవిత, మునుకుంట్ల మోహన్, నల్లతీగల రవి, కావటి వెంకటయ్య, ఆగపాటి రామకృష్ణ, ఏ.రాజ్‌కుమార్, మెట్టుపల్లి రమేష్, పులి సాంబయ్య, మాజీ ఎంపిటిసి మల్లయ్య, దాసరి కృష్ణ, టి.రాజన్న, టి.రాజేష్, బండి రాధిక, జయ-శ్రీనివాస్, కే.శ్రీను, ప్రతాప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, జి.లవకుమార్, ఆర్.నాగయ్య, వి.సుదర్శన్‌రెడ్డి, జి.శేఖర్, జి.ఎల్లయ్య, కొడూరి సదయ్య గౌడ్ ఆయా గ్రామాల శివభక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శివలింగానికి స్వామివారి కవచం వితరణ

రఘునాథపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలో శ్రీరామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో ఉన్న స్వామి వారికి గ్రామంకు చెందిన పొట్లపల్లి అమరేందర్రావు చంద్రికలు వాటి విలువ రూ.45వేల నాగాభరణభూషణం (స్వామీ వారికవచం) వితరణ చేశారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మన గ్రామంకు చెందిన శ్రీరామలింగేశ్వర స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన అలంకరణ సేవ నిమిత్తమై పంచలోహము, చేత తయారు. చేయించిన నాగాభరణభూషణం స్వామివారికి సమర్పించినారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఒరుగంటి శంకర్ లింగం శోభారాణి, మైలారపు పూర్ణచందర్ భువనేశ్వరి, లింగంపల్లి సురేందర్ రాధా. కీర్తి వెంకటేశ్వర్లు ఉమారాణి. సింగిరెడ్డి కుమార్. శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ పూజారి చోల్లేటి తేజ శర్మ పాల్గొన్నారు.



# హరహర మహాదేవ... శంభో శంకర...

**హరహర మహాదేవ... శంభో శంకర...**

**శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు**

**కిటకిటలాడిన దేవాలయాలు...**

**ప్రత్యేక పూజలతో పరవశించిపోయిన భక్తులు...**

**ఉదయం నుంచి రాత్రి వరకు దేవాలయాల్లో సందడి...**

**ఘనంగా మహిమాన్వితుని పర్వదిన సంబరాలు**

**ఆలయాలలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాటు పండగ పూట**

**పండ్లు, పూలకు రెక్కలు...**

*(పరకాల ప్రభాత వార్త )*

మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.. దానికి తోడు రెండు రోజులు సెలవుల నేపథ్యంలో శైవ క్షేత్రాలకు భక్తులు తరలివెళ్లారు... బుధవారం మహాశివరాత్రి నేపథ్యంలో మెజార్టీ ప్రజలు ఉపవాస దీక్షలు చేపట్టారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేంత వరకు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.. ఓం నమో శివాయా అంటూ శివున్ని స్మరించుకుంటూ ఉపవాస దీక్షలు చేసారు.. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ శివనామ స్మరణతో తరించారు. పరకాల పట్టణంలోని భవాని కుంకుమేశ్వర స్వామి, శివాలయం, మెట్టుగుట్ట రాజా రాజేశ్వర స్వామి, దేవాలయాల్లో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకున్నారు... శివరాత్రి నేపథ్యంలో శివునికి ప్రత్యేక అభిషేకాలు ఏర్పాటు చేసారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసేందుకు మొగ్గు చూపడంతో భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి.ఉదయం నుంచి రాత్రి వరకు దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. పరకాల నుంచి వివిధ ప్రాంతాలకు శివరాత్రి నేపథ్యంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం నేపథ్యంలో బస్సుల్లో ఎక్కువ మంది మహిళలే దర్శనమిచ్చారు.ఉపవాస దీక్షల విరమణ దేవాలయాల్లోనే... మహాశివరాత్రి నేపథ్యంలో చాలామంది భక్తులు దేవాలయాల్లోనే ఉపవాస దీక్షలు విరమించారు. మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో దేవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.దేవాలయాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు.. భక్తులు క్యూలైన్లు పాటించేలా భారీ గేడ్లు ఏర్పాటు చేసారు. ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు వాయిదా వేసారు. దైవ దర్శనాలకు మాత్రమే అనుమతించారు. చిన్న చిన్న దేవాలయాల్లో మాత్రం శివాభిషేకం కోసం భక్తులు పోటీ పడ్డారు.శివునికి అభిషేకం నిర్వహించేందుకు దేవాలయాల్లో టికెట్లు ఏర్పాటు చేసారు..అభిషేకానికి టికెట్టు తీసుకున్న భక్తులకు మాత్రమే అభిషేకం చేసుకునే వెసులుబాటు కల్పించారు. కొండెక్కిన ధరలు.... మహాశివరాత్రి సందర్భంగా మార్కెట్ జనంతో కిక్కిరిసింది. శివునికి అత్యంత ప్రియమైన బిల్వ ఆకులతో పాటు పూజ సామాగ్రి కొనుగోలు, పూలు, పండ్లు కొనుగోలు చేసేందుకు జనం ఎగబడ్డారు. దీంతో పూజసామాగ్రి ధరలు మండిపోతున్నా.. జనం కొనుగోలు చేసేందుకు ఆసక్తిని ప్రదర్శించారు. జాగరణ చేయనున్న సందర్భంగా పండ్లను కొనుగోలు చేశారు. పండ్ల ధరలు ఆకాశాన్నంటాయి. పండగ పూట పండ్ల ధరలకు రెక్కలొచ్చాయి. కర్భుజ, తర్భుజా, అరటి, మొసంబి, సంత్రాలు, సపోటా, యాపిల్స్ లతో పాటు ఇతర పండ్ల ధరలు అమాంతం పెరిగిపోయాయి. మొన్నటి వరకు ఉన్న ధరలతో పోలిస్తే రెట్టింపు ధరలకు విక్రయాలు చేసారు. ఐనా ఉపవాస దీక్షల నేపథ్యంలో ధరలను లెక్క చేయకుండా కొనుగోలు చేసారు. పూల ధరలు కూడా రెట్టింపు చేసి విక్రయాలు చేసారు.మొత్తం మీద మార్కెట్ లలో పూలు, పండ్ల ధరలకు రెక్కలు వచ్చాయి.ధరలను లెక్క చేయకుండా భక్తులు పండ్లు, పూలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించారు.





## సన్నాలు ఇవ్వకుండా దొడ్డు బియ్యమా? స్మగ్లర్లకు ఇతర రాష్ట్రాలకు వరం !

*(పరకాల ప్రభాత వార్త )*

ప్రభుత్వం ఆహార భద్రత కార్డుల ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యం దొడ్డు రకం కావడంతో ఆ అన్నాన్ని తినలేక పోతున్నారు. పాలకులు ఉచితంగా అందిస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని స్మగ్లర్ల కు అందిస్తూ సన్న రకం బియ్యాన్ని కొని తింటున్నారు. కాగా దొడ్డు రకం బియ్యం ఇతర రాష్ట్రాలకు ఆహారాన్ని అందిస్తోంది. కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంత ప్రజలకు ఆ బియ్యం ఇడ్లీ,దోశ లాంటి వంటలలో ఆ ప్రాంత ప్రజలు వరంగా భావిస్తున్నారని, పరకాల ప్రాంతంలో దొడ్డు బియ్యాన్ని బియ్యం మాఫియా డాన్ ఆధ్వర్యంలో కొనసాగుతుందని తెలిసింది. అయితే వీళ్ళు మహిళ ఏజెంట్లను పెట్టుకొని దొడ్డు రకం బియ్యాన్ని కొనుగోలు చేసి ఒక రహస్య గోదాంలో అనుమానం రాని విధంగా డంప్ చేస్తారు. కిలో దొడ్డు బియ్యాన్ని రూ. 7కు ఖరీదు చేస్తారు. పరకాల ప్రాంతంలోని పల్లెల్లో అర్ధరాత్రి సమయంలో నిరుద్యోగ యువతను తీసుకెళ్లి దొడ్డు రకం బియ్యాన్ని సంచులలో నింపి తరలిస్తుంటారని సమాచారం. అంతేకాకుండా దొడ్డు రకం బియ్యాన్ని తినని వారికి రేషన్ కార్డు ద్వారా ముద్ర వేసుకొని కిలోకు రూ. 7 ఇస్తుండడం కూడా గమనార్హం. పరకాల, మొగలపల్లి,చిట్యాల,రేగొండ ప్రాంతాల నుంచి లారీల కొద్దీ దొడ్డు రకం బియ్యం తరలిస్తున్నారు. ఎందుకు సంబంధించి ఒక మాఫియా డాన్ కాళేశ్వరం సిరోంచ ప్రాంతంలో కోట్లు గడిస్తున్నట్లు తెలిసింది. పల్లెల్లో సేకరించిన బియ్యాన్ని భూపాలపల్లి దాటేదాకా బియ్యం మాఫియా డాన్ అధికారులను తన గుప్పిట్లో పెట్టుకున్నట్లు బహిరంగ రహస్యం. కొన్ని సందర్భాల్లో అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని అడ్డుకునే వారు వస్తే వారి మీద దాడులకు పాల్పడడం ఆ మాఫియా డాన్ రివాజు. కాగా ప్రభుత్వం ఇచ్చే రెండు రకం బియ్యానికి బదులుగా సన్న బియ్యం ఇచ్చినట్లయితే ప్రజలు తినేవారు కాదా అని విజ్ఞులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆహార భద్రత రేషన్ బియ్యం దొడ్డు రకం కన్నా సన్న బియ్యానికే ఖర్చు తక్కువ వస్తుందని కేసీఆర్ హయాంలో విజ్ఞులు తెలిపిన పాలకులు ఈ విషయం దృష్టి సారించకపోవడం దురదృష్టకరమని పలువురు అంటున్నా సంక్రాంతికి సన్నాలు కూని రాగాలు తీసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది చేరువకు వస్తున్నా ఆ కూత మూతపడిపోయిందని పలువురు విమర్శిస్తున్నారు. ఏ పథకమైన సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు. సర్వేజనా సుఖినోభవతి అని వల్లిస్తున్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

*పరకాల ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త )*

పరకాల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు రజక వాడలోని వైనాల గోపాల్ పెద్ద కుమారుడు కృష్ణ తేజ మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మున్సిపల్ ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, కాంగ్రెస్ నాయకుడు మడికొండ శ్రీను లు బాధిత కుటుంబాన్ని పరా మర్శించారు. బుధవారం మృతుని ఇంటికి వెళ్లిపార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలువేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భం గా బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని , అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు.




## హనుమకొండలో శివనామస్మరణతో మారు మ్రోగిన శైవ క్షేత్రాలు క్షేత్రాలు

*ఫిబ్రవరి 26, ప్రభాతవార్త బాలసముద్రం :*

హనుమకొండలో శివనామస్మరణతో హరహర మహాదేవ శంభో శంకర అంటూ శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రధానంగా వేయిస్తంభాల గుడి, మరియు స్వయంభు సిద్దేశ్వరాలయాలు తెల్లవారుజాము మూడు



గంటల నుండి శివాభిషేకం చేయుటకు భక్తులు క్యూ కట్టారు. ఆలయాల ప్రధాన అధికారులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేశారు. వేయి స్తంభాల గుడిలో ప్రత్యేక క్యూ లైన్ లో ఏర్పాటు చేశారు. అలాగే స్వయంభు సిద్దేశ్వరాలయంలో కూడా అధికారులు భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. వేయి స్తంభాల గుడిలో ఉచిత దర్శనానికి బుధవారం ఉదయం భక్తులకు శివ దర్శనానికి మూడు నుండి నాలుగు గంటల సమయం పట్టింది. హనుమకొండ ప్రధాన రహదారిపై ఉన్న వేయి స్తంభాల గుడి కి భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటంతో భారీ వాహనాలను అధికారులు దారి మళ్ళించారు. అలాగే స్వయంభు సిద్దేశ్వరాలయంలో కూడా వేలాది మంది భక్తులు రావడంతో క్యూ లైన్ లో ఉన్న భక్తుల దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. మరో ప్రక్క వేయి స్తంభాల గుడికి, స్వయంభు సిద్దేశ్వరాలయానికి స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో రాగా, మాజీ శాసనసభ్యుడు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులతో రెండు శైవ క్షేత్రాలను దర్శించుకొని పూజలు జరిపారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య కూడా వేయి స్తంభాల గుడిని, సిద్దేశ్వర ఆలయాలను దర్శించుకున్నారు. వీరితోపాటు నగరంలోని ప్రముఖులు అనేకమంది ఈ రెండు శైవ క్షేత్రాలను దర్శించుకుని పూజలు తెలిపారు

## యువత క్రీడాల వైపు దృష్టి సారించాలి

*హసన్ పర్తి, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త.*

పాఠశాల స్థాయి లోనే ప్రతి ఒక్క రు క్రీడాలవైపు దృష్టి సారించాలని యం. సి. ఏ అధ్యక్షుడు కోడెల మురళి తెలిపాడు. హసన్ పర్తి మండల కేంద్రమం లో గత 3రోజులుగా జరుగుతున్నా క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా బుధవారం జరిగిన వెంకటస్వామి ఎ లేవని వర్సెస్ శ్రీకాంత్ ఎలేవేన్ జట్ల మధ్య పోటీలను ప్రారంభించిన మురళి, క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి యువత ముఖ్యంగా విద్యార్థులు క్రీడాలకు దూరమై శారీరకంగా, మానసికంగా బలహీనంగా ఉండడం జరుగుతుందని ఆయన ఆవేదన ను వ్యక్తం చేశాడు. ప్రతి ఒక్కరు ఏదో ఒక్క ఆట ధ్వారా ఆట స్థలంనకు రావాలని యువత ను కోరాడు. ఈ టోర్నమెంట్ లో విజేతలకు లక్ష రూపాయలు బహుమతిగా ఇవ్వానునాట్లు మురళి తెలిపాడు. అనంతరం గ్రామ మాజీ సర్పంచి పుల్ల రవీందర్, ఉప సర్పంచి బల్సు కూరి శ్రీనివాస్, నిర్వాహకులు శశికాంత్, దయాకర్, సతీష్, సాంబయ్య (డోలు ), తిరుపతిలు ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

పోలింగ్ సామాగ్రిని సరిగా చూసుకోండి.
**6** రూట్స్ ద్వారా **9** పోలింగ్ కేంద్రాలకు చేరనున్న పోలింగ్ సామాగ్రి.
వాహనాల్లో సామగ్రి తో కేంద్రాలకు వెళ్లిన సిబ్బంది.
అన్ని కేంద్రాల్లో పటిష్ఠ భద్రత.
ఉదయం **8** గంటల నుండి సాయంత్రం **4** గంటల వరకు పోలింగ్.
పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి.
ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.
పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరు పరిశీలన.
ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి.



**ములుగు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** :వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం సందర్శించారు. కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజర య్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసు కెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డి.ఆర్.సి సెంటర్లో ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన ఏపీవో , పిఒ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించు కోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, జిల్లాలో 09 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణల్లో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసు కుంటారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగేలా అన్ని చర్యలు తీసు కున్నామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో పీ.ఓ, ఏపీ.ఓ, ఇద్దరు ఓపీఓలను నియమించామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ విచారణ పూర్తిగా లోపభూయిష్టంగా ఉంది

ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..
మొక్కజొన్న రైతులకు న్యాయం చేయకపోతే కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేస్తామన్న రైతులు..
బ్రాండ్ మొక్కజొన్న సాగుతో ఆర్థికంగా నష్టపోయామని సమావేశంలో రైతుల ఆవేదన..
ఏజెన్సీ ప్రాంత రైతులకు వ్యవసాయం చేయడం రాదని అధికారులను తప్పుత్రోవ పట్టిస్తున్న డీలర్ల మాటలపై కన్నెర్ర...
వ్యవసాయ మంత్రిని అడ్డు పెట్టుకొని చేస్తున్న ఆగడాలకు పార్టీల పెద్దలు అడ్డుకోవాలని వేడుకోలు...
సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తు న్నఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి...
కంపెనీ ఆర్గనైజర్ల బ్యాంక్ ఖాతాలను సీజ్ చేయాలని వినతి...



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** బహుళ జాతి విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలు ఒప్పంద వ్యవసాయం పేరుతో రైతులను దగా చేస్తున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహామూర్తి పాత్రికేయ సమావేశంలో రైతులను మోసం చేస్తున్న ఆర్గనైజర్లపై మండి పడ్డారు. వెంకటాపురం, వాజేడు మండలాల మొక్కజొన్న రైతులు వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంతి భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. బహుళ జాతి విత్తన కంపెనీల పేరుని అడ్డు పెట్టుకొని, నకిలీ బ్రాండ్ మొక్కజొన్న విత్తనాలతో తమని లక్షల రూపాయల మేరకు మోసం చేసినట్టు రైతులు పత్రికా ముఖంగా ఆవేదన వెళ్ళండించారు. తమ శ్రమను దోచు కుంటూ ఉన్నట్టు రైతులు తెలిపారు. తమ స్వార్థం కోసం నాసిరకం మొక్కజొన్న విత్తనాలు అంటగట్టిన ఆర్గనైజర్లకు రైతుల ఉసురు తగులుతుంది అని అన్నారు. బ్రాండ్ వ్యవసాయం అని మోసం చేసినట్టు తెలిపారు. కంపెనీలతో డీలర్లు ఒప్పందం చేసుకొని రైతులను కూలీలు మార్చినట్టు తెలిపారు. కంపెనీ నుండి వచ్చే ప్రయోజనాలను డీలర్లే హస్తంగతం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కంపెనీ అధిక ధర నిర్ణయిస్తే, డీలర్ దానిలో సగం కూడా ఇవ్వడం లేదన్నారు. ఆర్డిఓ విచారణ పూర్తిగా లోప భూయిష్టంగా ఉందన్నారు. రైతులను, కంపెనీ మేనేజర్లను, డీలర్లతో కలిపి విచారించక పోవడంలో ఏదో ఆంతర్యం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. డీలర్లు ఏజెన్సీ ప్రాంత రైతులకు వ్యవసాయం చేయడం రాదని అధికారులను తప్పుత్రోవ పట్టించడం పైన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చేనుకు చీడ పట్టినట్టు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గిరిజన, చిన్న కారు సన్న కారు రైతులకు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా వ్యాపార నిర్వహిస్తున్న డీలర్ల రూపంలో చీడ పట్టిందని అన్నారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారు క్షేత్రస్థాయిలో ఈ దందాపై దృష్టి సారించకపోవడంతో మూడు ఏళ్లుగా ఈ దందా అడ్డు అదుపు లేకుండా జరుగుతోందని అన్నారు. ఇటువంటి బడా వ్యాపారస్తుల బ్రాండ్ నకిలీ మొక్కజొన్న విత్తనాల దందాపై స్థానిక ఎమ్మెల్యే స్పందించక పోవడం పైన నర్సింహామూర్తి మండిపడ్డారు. అధికార ప్రతిపక్ష పార్టీలను అడ్డుపెట్టుకొని డీలర్ల కోట్ల రూపాయలు సంపాదించి రాజకీయ నాయకుల అవతారం ఎత్తుతున్నారని అన్నారు. కోట్ల రూపాయల మొక్కజొన్న కుంభ కోణంపైన ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించాలని రైతులు డిమాండ్ చేశారు. వ్యవసాయ మంత్రిని అడ్డు పెట్టుకొని చేస్తున్న ఆగడాలను పార్టీల పెద్దలు అడ్డుకోవాలని కోరినారు. వాజేడు వెంకటాపురం గ్రామాలకు చెందిన మొక్కజొన్న రైతులు పాల్గొన్నారు..






## శివరాత్రి పూజలు నిర్వహించిన మాజీ ఎంపీటీసీ నునావత్ మహేష్ నాయక్ దంపతులు

**ములుగు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పత్తిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నునావత్ మహేష్ నాయక్ దంపతులు సకుటుంబ సమేతంగా గ్రామంలోని శ్రీ బుగ్గ లింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శివ పూజలు నిర్వహించారు. గ్రామంలో నిర్మించిన పురాతన దేవాలయం శ్రీ బుగ్గ లింగేశ్వర స్వామి ఆలయంలో నెలకొన్న శివపార్వతులను వారు మనస్ఫూర్తిగా పూజించి, గ్రామ ప్రజలకు సుభిక్షం ప్రసాదించాలని వారు కోరారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణి
ఆ శివయ్య చల్లని దీవెనలు ప్రజలకు ఉండాలి .
పంబాపురం,లింగాల్లో మహాశివరాత్రి క్రీడోత్సవాలు,
రాష్టయువజన కాంగ్రేసు కార్యదర్శి దనసరి సూర్య



**తాడ్వాయిప్రభాతవార్త(26ఫిబ్రవరి)** యువకులు విద్యతొపాటు క్రీడల్లో ఎదగాలని రాష్ట యువజన కాంగ్రేసు కార్యదర్శి దినసరి సూర్యఅన్నారు. బుధవారం ఈరోజున తాడ్వాయి మండలం, పంబాపూర్ , లింగాల గ్రామాలలో మహాశిరాత్రి సందర్భంగా వాలిబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా హాజరై క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణి చేసి ఆటలు ప్రారంబించిన యువనేత , రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య గారు. ఈకార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చుపటేల్ , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజఫర్ , మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నాలి కన్నయ్య , లింగాల మాజీ ఎంపిటిసి ఊకె పోతురాజు , మాజీ సర్పంచులు ఇర్ప సునీల్ దొర , కల్తీ నారాయణ , ఊకె మోనిక నాగేశ్వరరావు , పోలేబోయిన కృష్ణ మంకిడి నరసింహ స్వామీ , ఎల్లబోయిన జానకి రాంబాబు , సీనియర్ నాయకులు మూతి రామస్వామి , ములుగు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి , ఊకె కృష్ణ , ఊకె నాగేష్ , చెన్నూరు సతీష్ , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్ కుమార్, శనిగరపు చిరంజీవి , మర్రి నరేష్ , కుమార్ , అరేం వెంకటేష్, చిరంజీవి , మోటం లక్ష్మయ్య , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ దంపతులు బుధవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాతి కిరణ్, అంతటి అంజయ్య, అంశాల శ్రవణ్ కుమార్, నాతి రాజు, గోలి నరేష్, బొంతల సాయిరెడ్డి, కొంపల్లి అబ్బి, పబ్బు శంకర్, జినుకల వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త

మండలని గోవిందరావుపేట శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయంలో బుధవారం తెల్లవారి జామున నాలుగు గంటల నుండి అభిషేకాలు ప్రారంభమయ్యాయి. ప్రాజెక్ట్ నగర్, చల్వాయి శివాలయ ఆలయాలలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా గ్రామ కమిటీ అధ్వర్యంలో నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకలు చేశారు. అంగరంగా వైభవంగా స్వామి వారి కల్యాణ మహోత్సవం జరిపారు. అదేవిధంగా పసర రామాలయంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో నుండి 11 గంటల వరకు శివపార్వతుల కళ్యాణం ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు, డింగిరి అజిత్ అర్చకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి రంగాచార్యులు మాట్లాడుతూ, శివరాత్రి.. అంటే,, శివ అంటే శివుడని రాత్రి అంటే పార్వతి అని, వీరిద్దరికీ వివాహమైన రాత్రి శివరాత్రి అని, వీరికి పూర్వం వివాహమైన దంపతులు పురాణాలలో కనిపించారని, అందుకే పార్వతీ పరమేశ్వరులను ఆది దంపతులు అంటారని అర్చకులు అన్నారు. శివపార్వతుల కళ్యాణం జగత్ కళ్యాణానికి నాంది అయిందని కాబట్టి శివరాత్రి విశ్వాని కంతటికి పర్వదినం



అయిన రోజు అని భక్తులకు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని తిలకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ ముద్దబోయిన రాము, జీవంజి కృష్ణమూర్తి, బుర్ర వేణు గౌడ్, బుర్ర సురేందర్ గౌడ్, జనార్ధన్, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, దిడ్డి మోహన్ రావు, ఏ కుల ధనంజయ, దీపాక కృష్ణ, జాడి వెంకట్, సంసుత్ రాజన్న నాయక్, మడిపల్లి శ్యామ్, రమేష్, శ్రీనివాస్, మహిళలు, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## త్వరలో ఖాళీగానున్న ఎమ్మెల్యే కోటా లో ఎమ్మెల్సీ ములుగు జిల్లా కు కేటాయించాలి.

**రాజమల్ల సుకుమార్ బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు**



**మంగపేట ఫిబ్రవరి26, ప్రభాతవార్త.** ఎమ్మెల్యే కోటాలో టిఆర్ఎస్ పార్టీకి ప్రస్తుత సభ్యుల సంఖ్య బలం ప్రకారం ఎమ్మెల్సీలు ఒకటి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ములుగు నియోజకవర్గానికి చెందిన నాయకులకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వవలసిందిగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవనీయులు కేటీఆర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాం ములుగు నియోజకవర్గం 1952లో ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ములుగు నియోజకవర్గానికి దాదాపు 73 సంవత్సరాలు గడుస్తున్న నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎమ్మెల్సీగా ఉన్నటు వంటి చరిత్ర ములుగు నియోజకవర్గానికి లేదని ఏ రాజకీయ పార్టీ నాయకత్వం కూడా ములుగు నియోజకవర్గానికి చెందిన వ్యక్తులకు ఎమ్మెల్సీలుగా అవకాశాలు కల్పించలేదని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం ఈసారి కచ్చితంగా ఎమ్మెల్సీ అవకాశం ములుగు నియోజకవర్గానికి సంబంధించిన నేతలకే ఇస్తే మీ యొక్క వర్గంలో పార్టీ పటిష్టతకు పార్టీ నిర్మాణానికి ఎమ్మెల్సీ పదవి ఉపయోగపడుతుందని దయచేసి రాష్ట్ర నాయకత్వం పార్టీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం కోసం ములుగు జిల్లాకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ములుగు జిల్లాకే ఇవ్వవలసిందిగా సుకుమార్ కోరారు.

## నిలిచిన గౌరారం ప్రాజెక్టు పనులు

**అడ్డుపడి పనులను ఆపిన రేంజర్**

**కలెక్టర్ పర్మీషన్ ఇస్తేనె చేయనిస్తం,**

**పనులు ఆగితే 500 ఏండ్లు వెనక్కి వెల్లినట్లే,**

**ప్రాజెక్టుపూర్తయితె అయిదు గ్రామాల్లో పంటలు అభివృద్ధి.**

**తాడ్వాయి ప్రభాతవార్త(26ఫిబ్రవరి)** రైతులు పండించె పంటలకు సాగునీటిని అందించె గౌరారం ప్రాజెక్టు పనులను పారెస్టు రేంజర్ అడ్డుకుని నిలిపివేశారు. కాంట్రాక్టర్ పనులను ఆపివేసి తట్టా,బుట్టా సర్దుకుని ఇంటి ముఖం పట్టారు. పనులునిలిచి 20 రోజులు కావస్తుంది. ఇదేమిటని సాగునీటి అధికారులు రేంజర్ ను కలిసి అడిగితె ఆస్థలం పారెస్టులో కొంచెం ఉంది. అందుకే ఆపామని అధికారులతొ అన్నట్లు తెలిపారు. కలెక్టర్ ,డి ఎఫ్ ఓ కు అప్లీకేషన్ పెట్టండి పర్మీషన్ ఇస్తె చేయండని చెప్పారు. గడచిన40 కిందట ప్రాజెక్టు నిర్మిస్తె అప్పుడే ఫారొస్టు అడ్డురాలేదు. అప్పుడు ఇదంతాఅడవినె అప్పుడే చెక్ డ్యామ్ నిర్మించారు. ఇప్పుడు అభ్యంతరం చెప్తున్నారని గట్టిగనె అడిగారు అదంతా మాకు తెలియదు డి ఎఫ్ ఓ పర్మిషన్ ఇస్తె మాకెందుకు ఇంతచికాకు అన్నట్లు డీ ఈ తెలిపారు. పనులకు అనుమతులు ఇవ్వకుంటె సాగునీరు ఎప్పటిలాగే వృథాగ పోతాయి. పంటలకు సాగునీరు లేక ఎండిపోతాయని రైతులు అంటున్నారు. జిల్లాకలెక్టర్ చొరవతీసుకుని గౌరారం(నర్సాపురం సమీపంలో ప్రవహిస్తున్నా)



ప్రాజెక్టు పనులను సాగేవిదంగా చర్యలు చేపట్టాలని నర్సాపురం, కాటాపురం, ఐలాపురం, పంబాపురం, చింతలగుంపు, దామెరవాయి గ్రామాల రైతులు కోరుతున్నారు. పంటలసాగుబడి పైనేరైతులు ఆదారపడి ఉన్నామని తెలిపారు.40 ఏండ్లనుంచి ఏప్రభుత్వం కూడ పట్టించుకోలెదు. మంత్రిసీతక్క ప్రత్యేక చొరవతీసుకుని, నిధులను మంజూరి చేయించారు. ఇప్పుడు ఇలాచేస్తె బాగుండదన్నారు. ఆపనులకు డి ఎఫ్ ఓ పర్మీషన్ పొందాలె!! నర్సాపురం వాగుపనులకు డిఎఫ్ఓ ఓ పర్మిషన్ పొందాలని ఎఫ్ ఆర్ ఓ కోట సత్తయ్య అన్నారు. ప్రభావార్త పోన్ లొ సంప్రదించగా పైవిధంగా అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులకు ఈవిషయం చెప్పినట్లు తెలిపారు.

## ఆపదలో ఉన్న సారయ్యను ఆదుకున్న స్నేహ బృందం

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలం దుంపేలగూడెం గ్రామ వాస్తవ్యుడు రేసు సారయ్య గత కొద్ది రోజుల నుండి పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తన చిన్ననాటి మిత్రబృందం బుధవారం సారయ్యను, మరియు వారి కుటుంబాన్ని పరామర్శించి మానవత్వంతో మిత్ర బృందం స్పందించి వారి వంతు సహ కారంగా 25 వేల రూపాయలు ట్రీట్మెంట్ చేయించుకోమని ఇవ్వడం జరిగింది.అంతేకాకుండా వారి కుటుంబానికి భవిష్యత్తులో ఇంకేమైనా అవసరాలు ఉంటే కూడా స్నేహితులము మేము ఉన్నామని భరోసా ఇవ్వడం జరిగింది. స్నేహానికి అర్థం చూపించిన ఈ కార్యక్రమంలో కొత్త నాగారం సాంబశివరావు, లక్ష్మారెడ్డి, ప్రభాకర్, అజయ్, రాజయ్య సమక్షంలో మిత్ర బృందం అందరి పక్షాన 25 వేల రూపాయలు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్రబృందం సభ్యుడు కుందారపు ప్రభాకర్ ఆర్థిక సహాయం చేసిన మిత్రులందరికీ, మరియు మహిళా మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలిపినారు.

## ఘనంగా శివ,పార్వతులకళ్యాణం

**పంబాపురంలో వైభవంగా జాతర నిర్వహన,**

**పెద్దఎత్తున హాజరైన భక్తులు**

**శివ,పార్వతుల గంగాస్నానం తొ గుడికి పయనం,**

**తాడ్వాయి,ప్రభాతవార్త(26ఫిబ్రవరి)** మహశివరాత్రి ఉత్సవాల్లో బాగంగా మండలంలోని పంబాపురంలొ శివాలయంలొ శివ,పార్వతుల కల్యాణం కమనీయంగా జరిగింది. ఆలయనిర్వహకురాలు నాలిపుల్లక్క, నాలిరవి కళ్యానాన్ని గణంగా చేశారు. శివ,పార్వతులను సమీపంలోని వాగులొ గంగా స్నానం చేయించి నూతనవస్త్రాలను అలంకరించి గుడికి పయనమయ్యారు. భక్తులు కోరిన కోర్కెలకు దీవెనలు, మొక్కులు సమర్పించారు. కల్యాణం వేలాదిమంది భక్తుల నడుమజరిగింది.కాటాపురం, దామెరవాయి, గంగారం, ఐలాపురం, బీరెల్లి, భూపతి పురం, రంగాపురం జిల్లాలోని పలుఇతర మండలాల నుంచి భారీఎత్తున భక్తులు హాజరైమొక్కలను తీర్చుకున్నారు. పంబాపురం, పాతపంబాపురం, జెగ్గారం ప్రజలు హాజరయ్యరు. ఎనిమిది గ్రామపంచాయితీలకు చెంది అన్నివర్గాల ప్రజలు వచ్చారు. ఈరోజంతా ఉపవాసం, జాగారం ఉంటారు.

# ఏటూరునాగారం వార్త

## అంగరంగ వైభవంగా శివపార్వతుల దివ్య కళ్యాణ మహోత్సవం

**ఆలయానికి పోటెత్తిన భక్తజనం**

**భక్తి భావంతో పరవశించిన భక్తులు**



**ప్రభాతవార్త ఏటూర్నాగారం:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీఉమా రామలింగేశ్వర స్వామి ఆలయానికి బుధవారం భక్తజనం పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజకుమార్ ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు రుద్రాభిషేకములు, బిల్వపత్ర, క్షీరాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు భక్తజనం మంగళ వాయిద్యాలతో సమీపంలోని జంపన్న వాగు నుండి తీసుకుని వచ్చిన జలాలతో ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారికి సహస్ర ఘటాభిషేకం ఆద్యాంతం కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. సందర్భంగా ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు రాత్రి పదకొండు గంటల పది నిమిషములకు వేదమంత్రోచ్ఛరణ ల నడుము శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు సిద్ధాంతి బృందం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగింది భక్తి భావంతో భక్తజనం పరవశించిపోయారు . ఈ సందర్భంగాఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మడుగురి ప్రసాద్ కమిటీ సభ్యులు ఇ ర్షవడ్ల కిరణ్ ,వలస తిరుపతి, రామ్ లాల్ కమిటి సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆపత్కాలంలో ఆప్తమిత్రునికి అండగా నిలిచిన మిత్రులు

గోవిందరావుపేట ప్రభాతవార్త



పసర గ్రామపంచాయతీ పరిధిలో గత కొద్దిరోజుల క్రితం బోళ్ల అశోక్ కిరాణా షాప్ షార్ట్ సర్క్యూట్ కి గురై సర్వం కోల్పోయిన బాధితునికి పసర టెంట్ హౌస్ అసోసియేషన్ సభ్యులు అశోక్ కుటుంబాన్ని పరామర్శించి, అతనికి ఆర్థిక చేయూత ఇచ్చే కార్యక్రమంలో భాగంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు బుధవారం నాడు 2 లక్షల రూపాయలను వడ్డీ లేకుండా ఐదు నెలల పాటు టెంట్ హౌస్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి కర్ణాకర్ రెడ్డి, సభ్యులతో కలిసి మిత్రుని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో టెంట్ హౌస్ అసోసియేషన్ సభ్యులు చేల్పూరి రాజకుమార్, అంకం వినయ్ కుమార్, అన్నే గౌతమ్ కుమార్, పేర్వాల సురేష్, చందుపట్ల మచ్చ గిరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్2024 లో జాతీయస్థాయిలో గ్రేటర్ వరంగల్ కు 4వ ర్యాంకు....

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

స్వచ్ఛ సర్వేక్షణ్2024 (ప్రస్తుతం) సిటిజన్ ఫీడ్ బ్యాక్ విభాగం (పౌరుల స్పందన) జాతీయ స్థాయి లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రస్తుతం 4 వ స్థానం దక్కి ముందంజలో ఉన్నాము. దేశవ్యాప్తంగా టాప్ 100 యు ఎల్ బి లు సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో సాధించిన స్కోరు ఆధారం గా కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ర్యాంకుల్లో గ్రేటర్ వరంగల్ కు



33,833 మంది నగర వాసులు బల్దియా అందిస్తున్న సేవల పై సానుకూలంగా స్పంధించి అభిప్రాయాలు తెలియజేసిన నేపథ్యం లో ఈ విభాగం లో 4వ ర్యాంకు లో కొనసాగుతుంది. బల్దియా కంటే ముందు వరుసలో ఆంధ్ర ప్రదేశ్ నుండి విజయవాడ విశాఖ పట్నం తో పాటు మహారాష్ట్ర నుండి పింప్రి చించ్వాడ్ తొలి మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి. నగర ప్రజలు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో నగరానికి 4 వ స్థానం దక్కడం పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేస్తూ మార్చి మొదటి వారం వరకు ఫీడ్ బ్యాక్ ఇవ్వవచ్చునని ఇందులో పెద్ద సంఖ్యలో నగర వాసులు పాల్గొని ఈ విభాగం లో మొదటి స్థానం దక్కేలా అభిప్రాయాలు అందజేయాలని తద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్2024 లో ఉత్తమ ర్యాంకు సాధనకు ఫీడ్ బ్యాక్ దోహదం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఖమ్మం ,నల్గొండ ,వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లకు పిఆర్టియు మద్దతు

**తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావులకార్ వెంకటేష్ (ఆర్కే)**

ప్రభాత వార్త ఏల్కతుర్తి

ఖమ్మం ,నల్గొండ ,వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లలో ఓటు వేయబోతున్న వివిధ యాజమాన్యాల లో పనిచేయుచున్న. ప్రొఫెసర్లకు ,లెక్చరర్లకు , కేజీవీబీ ,మోడల్ స్కూల్ ,సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ లకు ,స్కూల్ అసిస్టెంట్లకు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో పనిచేసే




గెజిటెడ్ హెడ్మాస్టర్లకు ,అసిస్టెంట్లకు, తెలుగు ,హిందీ పండిట్లకు ,పీఈటీలకు పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ ఈ సందర్భంలో అభినందనలు తెలుపుకుంటూ మాట్లాడారు. కుల మత వర్గ విభేదం లేని బడుగు బలహీన , అన్ని సామాజిక వర్గాల ఉపాధ్యాయులకు విశేషమైన సేవలను అందించిన,గతంలో ఎమ్మెల్సీగా పనిచేసి ఎమ్మెల్సీగావీరు పని చేసిన కాలంలో పొందినవేనని ఈ క్రమంలోమహిళా ఉపాధ్యాయులకు గుర్తు చేశారు. రవీందర్ అన్న తన ఉపాధ్యాయ సర్వీసులో మరియు ఎమ్మెల్సీ సర్వీసులో అంకితభావంతో పనిచేసినటువంటి మచ్చలేని, అవినీతి , లేనివ్యక్తి అని ఈ సందర్భంగా తెలిజేశారు వారు .గెలుపు ఖాయమని (ఆర్కే )వెంకట్ వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీకి సర్వం సిద్ధం

భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

నేటి పట్టభద్రుల, టీచర్స్,ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్, పట్టభద్రులకు, ఎమ్మెల్సీ ఎన్నికల లో పాల్గొనే టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు 53 ఓటర్లు ఉండగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 1364 పట్టభద్రుల ఓటర్లు నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ నిర్మాణంలో పిఒలు, ఓపిఒలు, మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**6 రూట్స్ ద్వారా 13 పోలింగ్ కేంద్రాలకు చేరనున్న పోలింగ్ సామాగ్రి**

**వాహనాల్లో పోలింగ్ సామగ్రి తో పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది**

**అన్ని కేంద్రాల్లో పటిష్ఠ భద్రఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**

**పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి**

**ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరు పరిశీల**

**ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి**

ఫిబ్రవరి 26, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు. వరంగల్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించడానికి పంపిణీ కేంద్రానికి వచ్చిన పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ప్రకారం ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణల్లో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2352 మంది ఉన్నారని వివరించారు. 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో పీ.ఓ, ఓపీఓలను నియమించామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్. సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, సెక్టోరల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.







## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కుడా ఛైర్మన్

పరకాల ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త )

మహాశివరాత్రిని పురస్కరించుకొని పరకాల నియోజకవర్గం ఆత్మకూరు లోని మహిమాన్విత పంచకూట శివాలయంలో కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి కి ఆలయ కమిటీ ఛైర్మన్,పూజారులు స్వాగతం పలికారు. అనంతరం అభిషేకం



చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ శివరాత్రి రోజున భక్తి శ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు, అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇనగాల వెంట మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ఆలయ కమిటీ ఛైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, రేవూరి జైపాల్ రెడ్డి, పాపని రవీందర్, భాషబోయిన సాగర్,వంగాల భగవాన్ రెడ్డి, ఒరుగంటి మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళాలో మాజీ ఎమ్మెల్యే దంపతులు

పరకాల ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త )

మహా కుంభమేళా సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ రాజ్ లోని గంగా, యమున,సరస్వతి నదుల



త్రివేణి సంగమంలో పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి దంపతులు పుణ్యస్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు , ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మహా శివరాత్రి సందర్భంగా వారణాసిలోని శ్రీ కాశీవిశ్వనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న శివపార్వతుల శోభయాత్రలో పాల్గొన్నారు.

## నేత్ర పర్వంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

పరకాల ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త )

వేద పండితుల మంత్రోచ్చరణలు... మార్మోగిన మంగళ వాయిద్యాలు... హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణల నడుమ పార్వతి పరమేశ్వరుడి కళ్యాణం బుధవారం రాత్రి కనుల పండుగగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ఛైర్మన్ కోలుగూరి రాజేశ్వర్ రావు దంపతులు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సంప్రదాయబద్ధంగా అందజేశారు. శైవాగమోక్తంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు తలంబ్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సకల దేవతల సమక్షంలో త్రినేత్రుడు పార్వతి అమ్మవారికి మాంగల్యధారణ చేశాడు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.

సంప్రదాయం ప్రకారం...

పార్వతీ పరమేశ్వరులు మంటపంలో ఆసీనులవగా యాగ్నికులు సంకల్ప పూజా, గణపతి పూజ నిర్వహించారు. శుద్ధి జలాలతో మంటపాన్ని శుద్ధి చేసి సకల దేవతలకు ఆహ్వానం పలికారు. అనంతరం హిమవంతునితో కన్యాదానం తదితర కార్యక్రమాలను సంప్రదాయానుసారం నిర్వహించారు. తదనంతరం జీలకర్ర బెల్లం సమర్పించి సుముహూర్తంలో మంత్రాలు జపిస్తుండగా పరమేశ్వరుడు పార్వతి దేవికి మాంగళ్యధారణ చేసే ఘట్టాన్ని భక్తులు తిలకించి పునీతులయ్యారు. పరిణయ శోభతో దర్శనమిస్తున్న దంపతులకు భక్తులు తలంబ్రాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

ఆకట్టుకున్న ఎదుర్కోళ్ళు...

త్రినేత్రుడు పార్వతీదేవి కళ్యాణ మండపానికి చేరుకునే సమయంలో ఎదుర్కోళ్ళు భక్తులను ఆకట్టుకున్నాయి. గర్భాలయం నుంచి పార్వతీ పరమేశ్వరులను వాహనాల్లో కోలాటం నృత్యాలు, డోలు వాయిద్యాలు నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో కల్యాణ మండపానికి చేర్చారు. ఈ సమయంలో భక్తులు సేవలో తరించేందుకు ముందుకు రావడంతో అంతటా సందడిగా మారింది.

ప్రత్యేక బందోబస్తు...

పరకాల ఏసీపీ సతీష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తులు ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చినప్పటికీ ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పోలీసులు సమన్వయం పాటించారు. స్థానిక సీఐ క్రాంతికుమార్ , ఎస్సై శివ కృష్ణ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తుల ఇబ్బందులకు జరగకుండా ఏర్పాట్లు చేశారు.

# కమనీయం.. శివపార్వతుల కళ్యాణం

**- శివనామస్మరణతో మారుమోగిన సిద్దేశ్వరాలయం**

**- పట్టువస్త్రాలు సమర్పించిన ఈవో చిందం వంశీ**

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*

సిద్దులగుట్ట ఆవరణలో నూతనంగా నిర్మించిన కల్యాణమండపంలోఅశేష భక్తజనం నడుము.. మేళ తాళాలు, వేద మంత్రాల సాక్షిగా.. శివపార్వతుల కల్యాణం.. కమనీయంగా జరిగింది. కొడవటూరు గ్రామంలోని శ్రీ సిద్ధేశ్వరా లయ ప్రాంగణంలో వీరశైవ సాంప్రదాయ ప్రకారం బ్రాహ్మణులు నిర్ణయించిన ముహుర్తాన మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని బుధవారం రాత్రి 8.01 నిముషాలకు ప్రారంభమై 10.30గంటల వరకు శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రభుత్వం తరపున ఈవో చిందం వంశీపట్టువస్త్రాలు సమర్పించారు ఆలయ ప్రధాన పూజారి ఓంనమః శివాయతోపాటు అర్చకులు, ప్రజలు పాల్గొన్నారు. కల్యాణవేదికపై శివపార్వతుల కల్యాణం జరిగింది. మండలంలోని చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా యాదాద్రిభువనగిరి, జనగామ, కరీంనగర్, ఆలేరు, చేర్యాల, వరంగల్ హైదరాబాద్, సిద్దిపేట, బచ్చన్నపేట, వంటి పట్టణాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కళ్యాణానికి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. కల్యాణంలో 200 పైగా జంటలు పాల్గొన్నారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కొడువటూరు సిద్ధేశ్వర ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు శుక్రవారం మూడోరోజుకు చేరాయి. ఈ సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలతో స్వామివారికి మొక్కులు తీర్చు కున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఉదయం మహాశివరాత్రి ప్రాతు కాలము 430 గంటలకు మహన్యాస రుద్రాభిషేకం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సామూహిక రుద్రాభిషేకాలు జరిగాయి. మధ్యాహ్నం 2 గంటలకు దిష్టికుంభం, రాత్రి 1030 గంటల వరకు శ్రీ భద్రకాళి వీరభద్రేశ్వరస్వామి ఆహ్వానం, బియ్యం సుంకు వంటి పూజలు ఆలయ ప్రధాన పూజారి ఓంనమశివాయ బృందం నిర్వహించారు. భక్తులు ఆలయ కొండపైకి ఎక్కి అభయాంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు. కోర్కెలు నెరవేరాలని రాళ్లను ని లబెట్టారు. పాల గుండం, కప్పగుండంలో సైతం స్నానాలు ఆచరించారు. అనారోగ్యంతో ఉన్న వారు ఆలయప్రాంగణంలోని బావిలో నీళ్ల సేవిస్తే సకల రోగాలు నయం అవుతాయన్న నమ్మ కంతో బాటిళ్లలో నీటిని తీసుకెళ్లారు.కొడవటూరుతోపాటు మండలంలోని ఆలీంపూర్, చిన్నగా మన్చుర్ల, పోచన్నపేట, కొన్నె, కేశిరెడ్డిపల్లి గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, శివనామస్మరణతో మార్మోగాయి. నిర్వహించారు.

–పోలీసుల భారీ బందోబస్తు..:

సీఐ అబ్బయ్య ఆధ్వర్యంలో బచ్చన్నపేట ఎస్సై హమీద్, పోలీసు సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. ట్రాన్స్కో ఏఈ రాజు ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా పర్య వేక్షించారు. వైద్యశాఖ ఆధ్వ ర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చిన్నరామన్చర్ల, కొన్నె, కేశిరెడ్డిపల్లి, పోదన్నపేట, ఆలీంపూర్ గ్రామాల్లోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఆలయాల్లో హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓ చిందం వంశీ, చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తలు నిమ్మ కరుణాకర్ రెడ్డి, బి.మల్లారెడ్డి, ఇమ్మడి తిరుపతి రెడ్డి,వల్లాల సత్యనారాయణ,ఇర్ల శివరాములు,సుత్రేమి రామకృష్ణ, మంతపూరి రాములుగౌడ్,బాలబాస్కర్,నేరేల్ల రాజేష్, రావుల బిక్షపతి, కాసిరెడ్డి శ్రీనివాస్,పెలివెల్లి వెంకటయ్య,కిసరి రమేష్ ముదిరాజ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, అర్చకులు ఓం. నమఃశివాయ, ఎం.సంఘ మేశ్వర్, మహాశివుడు, సదాశివుడు, సిబ్బంది లక్ష్మికాంత రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**- పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరు పరిశీలన**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగాం జిల్లా పరిధిలో వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈనెల 27 గురువారం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు జరగనున్న నేపథ్యంలో బుధవారం రోజున జనగాంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ సిబ్బంది పీఓలు, ఎపీఓలు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్స్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని అందుకొని, వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా తరలివెళ్లారు.ఈ ప్రక్రియని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా స్వయంగా పరిశీలించారు.

– పోలింగ్ ప్రక్రియపై సూచనలు..:

ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.12పోలింగ్ కేంద్రాలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయన్నారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులను నిర్వర్తించాలన్నారు ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా పాటించాలని" అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆయన, తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు వంటి అన్ని వసతులు సమర్థంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

– ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలు..:

మొత్తం ఓటర్లు 1,002,సిబ్బంది నియామకం 17 మంది పీఓలు, 18 మంది ఏపీఓలు, 37 మంది ఓపీఓలు, 18 మంది మైక్రో అబ్జర్వర్లు ఉన్నారని, ప్రతి మూడు మండలాలకు ఒక రూట్ చొప్పున 4 రూట్లు ఏర్పాటు చేసినట్లుసెక్టోరియల్ అధికారులు నలుగురిని ఏర్పాటుచేసినట్లు, అలాగేసమగ్ర మౌలిక సదుపాయాల ఏర్పాట్లు తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, మూత్రశాలలు, సీసీ కెమెరాలు వెబ్ కాస్టింగ్: అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

– పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక మార్గదర్శకాలు..:

పోలింగ్ సామగ్రి సరైన విధంగా అందిందా అనే విషయాన్ని చెక్‌లిస్ట్ ఆధారంగా ధృవీకరించాలి.బ్యాలెట్ పద్ధతి ప్రకారం పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఓటింగ్ కేంద్రాలకు బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బంది తరలింపునకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు. పోలింగ్ సామగ్రి తరలింపు సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా సంబంధిత అధికారులను వెంటనే సమాచారం అందించాలి.జిల్లాలో మొత్తం 12 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్ తదితర అధికారులు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.







## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# అర్చకుడిపై విచారణకు దేవాదాయ శాఖ కసరత్తు

**- వార్త కథనానికి స్పందన**

*పాలకుర్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*



ఈ పాపం ఎవరిదీ..!!? అనే శీర్షికతో ఖివార్తఖి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి దేవాదాయ శాఖ అధికారులు, ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రత్యేకంగా ఆరాధిశాయి. గోశాల పేరుతో ఆవుల అక్రమ దందా చేస్తున్నది ఎవరు? అనే కోణంలో విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అంతేకాక చనిపోతున్న గోవుల కబేలాలను ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ పడేయడం పై ప్రభుత్వ, నిఘా ఇంటెలిజెన్స్ ఆయా వర్గాలు ఆరా తీసినట్లు సమాచారం. "వార్త" కథనంతో నియోజకవర్గ కేంద్రంలో ఎక్కడ చూసినా నలుగురు నోట్ల ఈ అంశమే నానుతుండడం చర్చనీయాంశంగా మారింది. దేవాదాయశాఖ అధికారులను సంప్రదించాక త్వరలోనే విచారణ చేపడతామని సమాధానమిచ్చారు.

# సోమన్న సన్నిధికి పోటెత్తిన భక్తులు

**- వైభవంగా స్వామివార్ల కళ్యాణోత్సవం**

*పాలకుర్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*

సోమేశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, మహా జాతర వైభవంగా కొనసాగుతోంది. బుధవారం ఉదయం నుంచి భక్తుల రద్దీ ఏకధాటిగా కొనసాగుతుంది. సదూర ప్రాంతాల నుంచి తరలిచ్చిన భక్తులతో



ఆలయ పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. క్షీరాద్రి పైనుంచి కింది వరకు దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో 300మంది పోలీసులు ప్రత్యేక బందోబస్తు చేపట్టారు. మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్లల్ల ఝాన్సీ రెడ్డి ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. రాజేందరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి స్వామి వార్ల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వం తరఫున అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆర్ డి ఓ ఎంకన్న తాసిల్దార్ శ్రీనివాస్ ఈవో మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు





## రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి,

*నెక్కొండ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



శివరాత్రి పర్వదినం సందర్భంగా నెక్కొండ పట్టణంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కెవి. సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, ముvva వెంకటేశ్వర్‌రెడ్డి, మెట్టు నర్సింహారెడ్డి, వజ్రా శేఖర్‌రెడ్డి, వజ్రాల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో సొసైటి చైర్మన్ పూజలు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



మండలంలోని అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మురహరి రవి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సొసైటి చైర్మన్ రవి-హేమలత దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి చెన్నారావుపేటలోని శివాలయానికి చేరుకున్నారు. ఆలయంలో ఉన్న శివలింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా పాడిపంటలు, సు:ఖ సంతోషాలతో ఉండాలని దేవున్ని ప్రార్థించారు.

## చిన్న పిలల్లలకు టీకాలు వేయించాలి

*దుగ్గొండి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



చిన్న పిల్లలకు టీకాలు తప్పకుండా వేయించాలని హెచ్‌ఈవో సాంబయ్య అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఉపకేంద్రం అధికారులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలకు టీకాలు వేయిస్తే దనుర్వాతం రాకుండా ఆరోగ్యవంతంగా ఎదుగుదల ఉంటుందన్నారు. గ్రామాల్లో గర్భిణీస్త్రీల నమోదు వంద శాతం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు అందేవిధంగా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం రజిత, ఆశాలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

*దుగ్గొండి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



నేడు జరుగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆర్‌ఐ రాంబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రం పోలింగ్ కేంద్రంకు ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్సులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో రెవిన్యూ సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ మురళి, కానిస్టేబుల్లు రంజిత్‌కుమార్, వేణుకుమార్, తాళ్ల సారంగం తదితరులు పాల్గొన్నారు.

## అత్యంతవైభవంగా శ్రీఅన్నపూర్ణాదేవి సమేత శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి తిరుకళ్యాణం

*గార్ల, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:*



మండల కేంద్రం నుండి అప్పసముద్రం కట్టమీదుగా ఒక్కటిన్నర కీ.మి దూరంలో గల మర్రిగూడెం గ్రామపంచాయితీ రాజ్యతండా(చాంప్లతండా) గ్రామంలో గంగమ్మవరంతో స్వయంభూగా వెలసిన శ్రీఅన్నపూర్ణాదేవి సమేత శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో వేదపండితుల మంత్రోత్సరణాలు, సన్నాయిమేళతాళాలతో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రాణప్రతిష్ట, ఆలయనిర్మాణం చేసుకొని గత మూడు సంవత్సరాలుగా మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో కళ్యాణం జరిపించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ పూజారి ధరావత్.శ్రీనివాస్ తెలిపారు. ఈసంవత్సరం మహకుంభమేళ, శ్రీవెంకటేశ్వరస్వామి జన్మనక్షత్రం శ్రవణనక్షత్రంలో మహాశివరాత్రి పర్వదినం రావడం మహావిశేషం అన్నారు. తెల్లవారుజాము 5గం.ల నుండి స్వామివారి ఆలయంలో వేదపండితులు రామాయణం రామాచార్యులు, సాయిఫణేంద్రస్వామి బృందం వేధమంత్రోత్సరణలతో భక్తులచే రుద్రాభిషేకం, తదుపరి ఆలయ ఆవరణంలో హోమం భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీఅన్నపూర్ణాదేవి సమేత శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఉత్సవవిగ్రహాలను పసుపు కుంకుమ, గంధం సమర్పించి పూలమాలలతో ఘనంగా అలంకరించి పూలతో అలంకరించిన కళ్యాణమండపంలోకి వేదమంత్రోత్సరణ, సన్నాయి మేళతాళాలు, భక్తుల శివనామస్మరణాల నడుమ వేంచేపుచేశారు. భక్తులు మర్రిగూడెం పంచాయితీ మాజీసర్పంచ్ మూడ్ నందులాల్ విజయలక్ష్మి, కట్టా వెంకటేశ్వర్లు హేమలత దంపతులు స్వామివారి అమ్మవారలకు పట్టువస్త్రాలు సమర్పించి పీటల మీదకూర్చోగా వేదపండితులు వేదమంత్రోత్సరణ, సన్నాయి మేళతాళాల నడుమ తిరుకళ్యాణతంతు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. హరహర మహదేవ శంభోశంకర భక్తుల నామస్మరణాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా మహిళాభక్తులు గంధం, పసుపు రంగులు గల ఏకరూప వస్త్రాలు ధరించి డ్యాన్సులు, ఇంటిల్లిపాది నుండి స్వామివారికి హారతులు, కానుకలు అందించగా హరహరమహదేవ శంభోశంకర భక్తుల నామస్మరణాలతో స్వామివారి అమ్మవారలను పల్లకీసేవ శోభయాత్ర కనుల పండువగా నిర్వహించారు. భక్తులు కమనీయంగా నిర్వహించిన తిరుకళ్యాణంను తిలకించి తీర్థప్రసాదం అన్నదానం స్వీకరించారు. సాయంత్రం ఆలయంలో నందిశ్వరుడికి పంచామృతాలతో భక్తిశ్రద్దలతో అభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో లష్కర్ శాంతి, శంకర్ స్వాతి, మదన్‌లాల్ మౌనిక, అమర్‌సింగ్ కాంతి, శ్రీకాంత్ జానకీ, జయంతి, సరోజ, రామచందు, రమేష్, కరుణాకర్, మోహన్, శ్రీను, గోపి, గోగి, సుజాత, లక్ష్మి, క్రాంతి, సౌజన్య, హచ్చానాయక్, ప్రవీణ్, రోజా, బాలు, గుడి రాంప్రసాద్ శోభ, మూడ్‌నందులాల్ విజయలక్ష్మి, బాలాజీ దేవి, కట్టారమేష్ మాధురి, అరుణ, మాధవి, ఉమా, గజ్జి రామయ్య దంపతులు, గుడిశ్రీనివాస్ దంపతులు, శ్రీనివాస్, సునిత, యాకమ్మ, ఉష, మాజీ ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ దంపతులు, మాళోత్ శివనాయక్ దంపతులు, తదితరులున్నారు.






## మాదన్నపేట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్ది

*నర్సంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



పట్టణంలోని మాదన్నపేట శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దంపతులు, మాదన్నపేట కట్టపైన ఉన్న శివాలయం నిర్మాణదాత ప్రముఖ పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్‌రావుతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భక్తుల కోసం ఏర్పాట్లను పరిశీలించారు.

**దుగ్గొండిలో....:** మండలంలో శివరాత్రి వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. తిమ్మంపేటలో లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. నాచినపల్లి గ్రామంలో సీతారామచంద్ర ఆలయంలో, కేశవపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో, మల్లంపల్లి శివాలయంలో, ముద్దునూరు ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాగహారణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆలయాల్లో స్వామివారికి అభిషేకాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక దీపారాధనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## భక్తి శ్రద్దలతో శివరాత్రి వేడుకలు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



మహాశివరాత్రి పర్వదిన వేడుకలు చెన్నారావుపేట మండలంలో బుధవారం భక్తి శ్రద్దలతో జరిగాయి. అటు భక్తి పారవశ్యం మరోవైపు ఆరోగ్య రిత్య భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. ఈ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో ఉదయం నుండే భక్తులు తరళివచ్చారు. శివలింగాన్ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే స్థానిక శివాలయం వద్ద రాత్రి వివిధ గ్రామాల నుండి భక్తులు తరళిరావడంతో కిక్కిరిసిపోయింది. అలాగే పలు పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు సిద్దమైనట్లు తహసీల్దార్ ఫణికుమార్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నేడు జరుగనున్నాయి. ఇందుకోసం చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంబంధిత అధికారులు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందుకోసం బుధవారం సంబంధిత సిబ్బంది, పోలీసులు చేరుకోగా ఓటింగ్‌కు కావాల్సిన సామాగ్రి తరళివచ్చింది. ఓటర్లు ఉదయం నుండి సాయంత్రం వరకు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# కేటీకే ఓసి3 యూజీ 2 సిమ్ ప్రైవేట్ కారణను వ్యతిరేకిస్తున్నాం

## ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్

*భూపాలపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



కేటీకే ఓసి3 యూజీ సిమ్ 2 సిమ్ ప్రైవేటి కరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, సింగరేణి యాజమాన్యం విరమించుకోవాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం భూపాలపల్లి ఏరియా కేటీకే ఓ సి 3 యుజి గని రెండవ సిమ్ ప్రైవేట్ పరం చేయడానికి వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని డిపార్ట్మెంట్లు, గనులపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ బ్రాంచి కార్యదర్శి మదుగాని విజేందర్ అధ్యక్షతన గేట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ గని ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రైవేటీకరణ చేయడం వల్ల డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ పోవడమే గాక సంస్థ ఆర్థిక నష్టాల్లో కూరుకుపోతుందని అన్నారు. అలాగే కొత్తగనులు ఏర్పాటు కనుమరుగై భవిష్యత్తులో సింగరేణి సంస్థ మనుగడే ప్రశ్నార్థకం అవుతుందని పేర్కొన్నారు. నైపుణ్యం ఉన్న కార్మికులు, టెక్నీషియన్స్, అధికారులు ఉన్నా బొగ్గు తీసే పనిలో 130 సం.రాల చరిత్ర ఉన్న సింగరేణి యాజమాన్యం, కార్మికులను కాదని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం సంస్థని ఉద్దేశ్యపూర్వకంగా నిర్వీర్యం చేసే ఆలోచనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారు. దీన్ని ప్రతిగటించకపోతే భవిష్యత్తులో సంస్థ, కార్మికుల జీవితాలు అగమ్యగోచరంగా అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. సంస్థను రక్షించే ప్రయత్నంలో భాగంగా యూనియన్ కి మద్దతుగా కార్మిక వర్గం ఉండాలని భవిష్యత్తులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరిగే జిఎం కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. కేటీకే ఓ సి త్రీ గనిలోని 2వ సీమ్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గని మేనేజర్ కు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచి కార్యదర్శి సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగత్ రావు, ఓసి3 పిట్ సెక్రటరీ కృష్ణా రెడ్డి, పిట్ కమిటీ గౌరవ సలహాదారు ఎస్.శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ హరీష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీకాంత్, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ, టెంపుల్ కమిటీ, క్యాంటీన్ కమిటీ సభ్యులు, షిఫ్ట్ ఇన్చార్జిలు, అసిస్టెంట్ షిఫ్ట్ ఇంచార్జీలు, కార్యకర్తలు, కార్మిక సోదరులు పాల్గొన్నారు.




# మహిళల క్రీడా పోటీలు విజయవంతం చేయాలి

## సిపిఐ 25వ వార్డ్ మహిళా నాయకురాల్లు

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త:*



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 2తేదీన స్థానిక సింగరేణి హై స్కూల్ కారల్మార్క్స్ కాలనీలో జరిగే మహిళల క్రీడా పోటీలను విజయవంతం చేయగలరని సిపిఐ 25వ వార్డ్ నాయకురాలు పల్లెల రజిత, పెద్దమామల సంధ్య కోరారు ఈ సందర్భంగా కారల్ మార్క్స్ కాలనీలో మహిళలతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్చి 8వ తేదీన ప్రపంచవ్యాప్తంగా మహిళలందరూ పెద్ద ఎత్తున మహిళా దినోత్సవం జరుపుకుంటున్న తరుణంలో దాన్ని పురస్కరించుకొని స్థానిక కారల్ మార్క్స్ కాలనీలో.. మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు నిత్యం అనేక పనులతో ఉండే మహిళలకు ఈ క్రీడా పోటీలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు.. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పాటు సమానంగా ఎదుగుతూ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్నా రన్నారు.. అనేక క్రీడల్లో పురుషులతో పాటు స్త్రీలు కూడా మన దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసే విధంగా క్రీడల్లో రాణిస్తున్నారు.. అదేవిధంగా.. కారల్ మార్క్స్ కాలనీలో కూడా అనేక మంది మహిళలు ఎంతో ప్రతిభ కలిగి ఉండడం జరిగిందన్నారు కావున మహిళల్లో ఉండే ప్రతిభను వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు కావున 25వ వార్డులో ఉండే మహిళలు ఆదివారం జరిగే క్రీడా పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.. పద్మక్క, గోపిరెడ్డి లావణ్య, భవాని, రోజా, నాగమణి, మానస, అనూష.. తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

## ఎస్ఐ రేఖ అశోక్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోటగుళ్లలో చలివేంద్రం ఏర్పాటు

*గణపురం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఎస్ఐ అశోక్ ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా కోటగుళ్ళు శివరాత్రి ఉత్సవాల్లో చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఇన్చార్జ్ ఆకుల ప్రతాప్, బీజేవైఎం నాయకులు మంద మహేష్ కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాముకాటుతో బాలిక మృతి

*చిట్యాల, ఫిబ్రవరి 26 ప్రభాత వార్త :*



మండలం లోని గిద్ద ముత్తా రం గ్రామానికి చెందిన కిన్నెర కీర్తన (7) అనే బాలిక పాముకాటుతో బుధవారం మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన కీర్తన అనే బాలిక భోజనం అనంతరం ఆమె తల్లి తో ఇంట్లో నేలపై పడుకుంది. మధ్యరాత్రి బాలిక కీర్తన చేతి చూపుడువేలికి నొప్పి వస్తుందని ఏడవడం తో గమనించిన తండ్రి చుట్టుపక్కల వెతికాడు. బాలిక సమీప ంలో పాము కనిపించినట్లు చెప్పారు. పాములు చంపి బాలికను మండల కేంద్రంలో సివిల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు ఎంజీఎం పంపారు. చికిత్స పొందుతూ బాలిక కీర్తన మృతి చెందినట్లు చెప్పారు. బాలిక తండ్రి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిర్వహించారు. బాలిక మృతితో గిద్ద ముత్తారంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మంత్రాల నెపంతో వృద్ధురాలి హత్య

## బంగారం, వెండి ఆభరణాల అపహరణ

## డి.ఎస్.పి సంపత్ రావు.

*చిట్యాల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*




టేకు మట్ల మండలం గరిమెళ్ళపల్లి గ్రామ శివారు బోయిన పల్లి గ్రామానికి చెందిన సో రు పాక వీరమ్మ (,70) అనే వృద్ధురాలిని మంత్రాల నేపంతో అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు బోయిని మల్లయ్య, పుట్ట కొక్కుల శ్రీనివాస్ అలియాస్ కిట్టు, మద్దెల సిద్ధూ లు పథకం ప్రకారం హత్య చేసినట్లు డి.ఎస్.పి సంపత్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం చిట్యాల సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ సంపత్ రావు వృద్ధురాలి హత్య ఘటన వివరాలను వెల్లడించారు. బోయినపల్లి గ్రామానికి చెందిన వీరమ్మ ఈనెల 19 న గర్మిళ్లపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. చుట్టుపక్క గ్రామాలను ఆరా తీసినప్పటికీ వీరమ్మ ఆచూకీ తెలియ రాలేదు. వీరమ్మ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ గ్రామంలో పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తుండగా వృద్ధురా లిని హత్య చేసిన ట్లు నిందితులు పోలీస్ స్టేషన్కు వచ్చి లొంగిపోయినట్లు చెప్పారు. గ్రామానికి చెందిన బోయిని మల్లయ్య చిన్న కుమార్తె అనారోగ్యముతో బాధపడుతూ ఉంది. ఆసుపత్రులకు తీసుకువెళ్లిన నయం కాకపోవడంతో ఇంటి పక్కన ఉన్న వీరమ్మ మంత్రాలు చేసిందని అనుమానంతో ఆమెను హత్య చేసేందుకు గత రెండు నెలల క్రితంగా పథకం పన్నినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 19న వీరమ్మ గర్మిళ్లపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి ఒంటరిగా వస్తున్న క్రమంలో మల్లయ్య, అతడి బంధువు పుట్టకొక్కుల శ్రీనివాస్ అలియాస్ కిట్టు లు బైకుపై వెంబడించినట్లు చెప్పారు. మార్గ మధ్యలో ఉన్న పసిక వనమ్మ వ్యవసాయ భారీ వద్దకు రాగానే వృద్ధురాలు వీరమ్మను చెట్ల పొదలకు తీసుకెళ్లి మల్లయ్య గొంతు పి సుకగా కిట్టు రెండు కాళ్లు ,చేతులని వెనుకకు కట్టినట్లు చెప్పారు . ఇదే కేసులో మద్దెల సిద్దు గోనెసంచి, తాడు తీసుకువచ్చి, ఆమె శరీరంపై ఉన్న రెండు తులాల బంగారం, 30 తులాల వెండి కడియాలను లాక్కు నీ ఏ లాంటి అనుమానం లేకుండా వీరమ్మ శవాన్ని బావిలోకి తోసేసినట్లు పేర్కొ న్నారు. ఈనెల 23న బాటసారి బోయిన సంపత్ బావి దగ్గరికి వెళ్లి చూడగా కుళ్ళిన దుర్గంధపు వాసన రావడంతో గ్రామస్తులకు సమాచారం అందించారు. బావిలో కుళ్లిపోయిన శవాన్ని చూసి వీరమ్మ మృతదేహంగ గుర్తించారు. ఈ హత్య పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు డి.ఎస్.పి సంపత్ రావు పేర్కొన్నారు. హత్య కేసు ను ఛేదించిన సిఐ మల్లేష్, ఎస్సై సుధాకర్, ఏఎస్ఐ, అమరేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్స్ మహేందర్, నాగరాజు,, రంజిత్, సతీష్, లను డీఎస్పీ సంపత్ రావు అభినందించారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

## పలు ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

*రేగొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*



మహాశివరాత్రి నీ పురస్కరించు కొని మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని గడిపల్లి లో ఉన్న పురాతన శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూగులోని గుట్ట వద్ద ఉన్న శివాలయంలో ఆలయ అర్చకులు వెంకటేశ్వర్లు శివరాత్రిని పురస్కరించుకొని శివలింగానికి పూజలు నిర్వహించారు. మండలంలోని రామాలయాల్లో, ఆంజనేయస్వామి ఆలయాల్లో శివరాత్రి పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు శివరాత్రిని పురస్కరించుకొని స్వామివారికి అర్చనలు చేశారు. మండలంలోని రంగాయపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ పున్నము లక్ష్మి రవి ఆధ్వర్యంలో సింధు యక్షగానం నిర్వహించారు. గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో సదాశివ ఆలయంలో అర్చకులు శివరాత్రి పూజలు నిర్వహించారు. భక్తులు, ప్రజలు శివరాత్రి పురస్కరించుకొని ఉదయం తెల్లవారుజామునే తలంటు స్నానం చేసి ఒక్కపొద్దులు నిర్వహించారు. సాయంత్రం ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారులు జాగారం చేశారు. పలు గ్రామాల్లో ఒగ్గు కథలు, సింధు యక్షగానాలు, దేవుని సినిమాలు ఏర్పాటు చేసుకొని జాగారం చేశారు. ఈ కార్యక్రమాల్లో రేగొండ, గోరి కొత్తపల్లి మండల ప్రజలతో పాటు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వీరభద్రస్వామి

**-ఘనంగా కురవి వీరభద్రస్వామి జాతర**

**-భక్తులతో కిటకిటలాడిన ఆలయం**

**-స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు**

**-పెద్దసంఖ్యలో మొక్కులు తీర్చుకున్న భక్తులు**



కురవి,ఫిబ్రవరి26,(ప్రభాతవార్త): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. వీరభద్రస్వామి ఆలయంతో పాటు శివాలయాలు శివ నామస్మరణతో మారుమోగాయి. వీరభద్రస్వామిని జిల్లాలోని ప్రముఖులు దర్శించుకోగా ఆలయ అర్చకులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం కొలిచే వీరభద్రస్వామిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ దంపతులు స్వామివారిని దర్శించుకొని ఆలయ అర్చకులు వారిని ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరభద్రస్వామి వారిని ఎమ్మెల్సీలు సత్యవతిరాథోడ్, తక్కెళ్ళపల్లి రవీందర్‌రావులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పూజల అనంతరం ఎమ్మెల్యే దంపతులు షాపింగ్ చేశారు. వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు నిర్వహించగా ఎమ్మెల్యే సందర్శించి పలు సలహాలు, సూచనలు చేశారు. శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నీటి ప్రసాద సేవను ఏర్పాటుచేశారు. ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఈవో సత్యనారాయణలు భక్తులకు అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం

**-అగస్త్యేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు**

**-భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు**

మరిపెడ,ఫిబ్రవరి26,(ప్రభాతవార్త):



మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ శివారు ఎదుల్లగుట్టపై నిలిచిన కోరిన కోర్కెలు తీర్చే స్వయంభు అగస్త్యేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వేదపండితులు ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఓంకార నాదాలు మారుమోగాయి, డమరుక నాదాలు ధరువేశాయి, శివనామ స్మరణలు మిన్నంటాయి. నోదుట నోదుటన విభూతి బొట్లతో మెట్టుమెట్టుకు కైలాసనాథున్ని కొలుస్తూ భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. లింగాకారుడి ఆలయాల ముందు బారులు తీరిన భక్తులు మొక్కులు చెల్లించుకొని మురిసిపోయారు. భక్తులు జాగరణ చేస్తూ శివకళ్యాణాన్ని కన్నులారా తిలకించి పరమశివుడు కరుణకటాక్షాలు పొంది పునీతమైయ్యారు. ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకల సౌకర్యాలను కల్పించారు. త్రాగునీటి సౌకర్యం, ఆలయంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. మరిపెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు ఉదయం 3గంటల నుండే క్యూలైన్లో నిలబడి మొక్కులు చెల్లించుకున్నారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ మూడు ప్రధాన కూడలిలో అగస్త్యేశ్వర ఆలయం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## శివాలయాల్లో భక్తుల పూజలు

బయ్యారం,ఫిబ్రవరి26,(ప్రభాతవార్త):



మండలంలోని కాకతీయుల కాలంనాటి శివాలయాల్లో, బయ్యారం కంఠమహేశ్వర స్వామి ఆలయం, కోటగడ్డ శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసుకున్నారు. బుధవారం రాత్రి జరిగే శివ కళ్యాణానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలిరానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తెలిపారు.

## దంత వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయం

**-మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ అక్తర్ ఉజ్మన్**

మరిపెడ,ఫిబ్రవరి26,(ప్రభాతవార్త):



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఖమ్మం మమత దంత వైద్యనిపుణులు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అక్తర్ ఉజ్మన్ అన్నారు. బుధవారం మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ అక్తర్ ఉజ్మన్ ఆధ్వర్యంలో ఖమ్మం మమత వైద్య నిపుణులు 509మంది విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి 100మందికి వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో 25మంది దంతవైద్యనిపుణులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బయ్యారం వంటలక్కకు ఘనసన్మానం

బయ్యారం,ఫిబ్రవరి26,(ప్రభాతవార్త): మండలంలో ఏ ఫంక్షన్ జరిగినా ముందుగా గుర్తొచ్చేపేరు ఉప్పరపల్లి రమణక్క. బయ్యారం మండల ప్రజలు వంటలక్కగా పిలుచుకుంటారు. వంట ఏదైనా కాని రుచికరంగా చేసి ఫంక్షన్‌లో అతిథుల మన్ననలు పొందుతుంది. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా సాయిబాబా గుడికి వచ్చిన భక్తులకు ఉప్పరపల్లి రమణక్క, వారి కుమారుడు వెంకటేష్ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరైయ్యారు. ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రమణక్కను వారి కుమారుడు వెంకటేష్‌ను ఆలయకమిటీ సభ్యులు, సాయిబాబా భక్తులు, స్నేహితుల బృందం ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం స్నేహితుల బృందం సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## శివ నామస్మరణతో మారుమోగిన శివాలయం

**-ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసిన అర్చకులు**

**-అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి26,(ప్రభాతవార్త):



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని శివాలయం శివ నామస్మరణతో మారుమోగింది. తెల్లవారుజాము నుండే భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రంగావఝ్జుల సుధాకరశాస్త్రీ మాట్లాడుతూ ఉదయం 3.30గంటల నుండి 5గంటల వరకు గర్భాలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించామన్నారు. బుధవారం రాత్రి 10గంటలకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. రాత్రి 12.30గంటలకు 12రకాల ద్రవ్యాలతో రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు క్యూలైన్లో నిల్చొని స్వామివారిని దర్శించుకొని తరించారు. వారి వెంట చిట్టా శ్రీకాంత్‌శాస్త్రీ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల కుటుంబాలకు ఆర్థికసాయం అభినందనీయం

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి26,(ప్రభాతవార్త):



మాదిగ అమరవీరుల కుటుంబాలకు ఆర్థికసాయం అందించడం అభినందనీయమని ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీల ఎబిసిడి వర్గీకరణ పోరులో అశువులు బాసిన మాదిగ అమరవీరులైన పి.సురేందర్‌మాదిగ, మహేష్‌మాదిగ, నాగేశ్వరరావుమాదిగ, దామోదర్‌మాదిగ, ప్రభాకర్ మాదిగ, భారతిమాదిగ కుటుంబాలకు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఒప్పించి ఒక్కో కుటుంబానికి రూ.5లక్షలు పరిహారం ఇప్పించడం హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మహిళా అధ్యక్షురాలు కుక్కల సంధ్యారాణి, సి.హెచ్ రాధ, బాలకృష్ణ, సతీష్, జయరాజు, ఎల్లయ్య, లచ్చయ్య, మల్లయ్య, జయ, జ్యోతి, అరుణ, సంధ్య, బాలమ్మ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు పండ్ల పంపిణీ

మరిపెడ,ఫిబ్రవరి26,(ప్రభాతవార్త):



మండలంలోని అబ్బాయిపాలెం గ్రామం ఎదుల్లగుట్టపై నిలిచిన అగస్త్యేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మరిపెడ వాసవి క్లబ్ అధ్యక్షుడు తల్లాడ చంద్రమోహన్ ఆధ్వర్యంలో భక్తులకు అరిటిపండ్లు, త్రాగునీరు, ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. వారి వెంట వాసవిక్లబ్ సభ్యులు గరిపెల్లి నాగేష్, కటకం కిషోర్, గర్రెపల్లి వెంకన్న, ఉల్లి శ్రీనివాస్, గర్రెపల్లి శ్రీనివాస్, గర్రెపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

*బయ్యారం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం జరుగనున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాలతో మండలకేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ బాలుర ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేశారు. మండలంలో పోలింగ్‌బూత్ నెంబర్ 59లో ఓటర్లు పురుషులు 63, స్త్రీలు 22, మొత్తం 85ఓటర్లు ఉన్నారని పోటీలో 19మంది అభ్యర్థులు ఉన్నట్లు ఎన్నికల అధికారి పిఓ సునీల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు నేటి ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఎన్నికలు జరుగనున్నాయని ఓటుహక్కు ఉన్న ఉపాధ్యాయులు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీంగ్‌బూత్ పరిసర ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది, సిసి కెమెరాల పర్యవేక్షణలో ముగ్గురు ఏపిఓలు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రామకృష్ణ, రజిత, సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

## భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు

**-కురవి జాతరకు 35 బస్సులు**

**-ఆర్టీసీ డిపో మేనేజర్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలోని కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి జాతరకు భక్తుల సౌకర్యార్థం మహబూబాబాద్ ఆర్టీసీ డిపో నుండి 20 ప్రత్యేక బస్సులు, 15రోజువారి బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు. జిల్లాలోని బస్టాండ్ సెంటర్ నుండి, రైల్వేస్టేషన్, కురవి రోడ్ బస్టాండ్, తొర్రూరు బస్టాండ్ నుండి ఈ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. భక్తులు జాతరకు వెళ్లే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సురక్షితంగా వెళ్లే విధంగా బస్సులు ఏర్పాటు చేశామన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

*గార్ల, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:*



నేడు నిర్వహించనున్న తెలంగాణ శాసనమండలి ఎన్నికలను మండలంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై షేక్ రియాజ్‌పాష తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గార్లగ్రామంలో 144సెక్షన్ అమలులో ఉన్నందున ఎవరు కూడ గుంపులు ఉండరాదని, గుంపులుగా తిరగకూడదని సూచించారు. 27వ తేది గురువారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో పోలింగ్ కేంద్రం ద్వారా నిర్వహించనున్న శాసనమండలి ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రం నుండి 200మీ. దూరంలో ఉన్న షాపులు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు మూసివేయాలని, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్‌శాఖవారితో సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా శ్రీకంఠమహేశ్వరునికి బోనమెత్తిన గౌడసంఘం

*గార్ల, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:*



గౌడకులస్తులు ఇంటిల్లిపాది భక్తి శ్రద్దలతో కొలిచే ఆరాధ్య కులదైవమైన శ్రీకంఠమహేశ్వరుడు (కాటమయ్య)కి మండల కేంద్రంలోని గౌడకులస్తులు బుధవారం సాయంత్రం భక్తి శ్రద్దలతో వైభవంగా బోనాలు సమర్పించారు. ప్రతియేటా మహ శివరాత్రి పర్వధినాన్ని పురస్కరించుకొని గౌడకులస్థులు సంఘం ఆద్వర్యంలో ప్రతి ఇంటి నుండి బోనాలు సమర్పించడ ం ఆనవాయితీ. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో గల ఆలయంలో కంఠమహేశ్వరునికి గౌడసంఘం ఆద్వర్యంలో బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం కంఠమహేశ్వరస్వామి ఆలయంలో సంఘం అద్యక్షులు తోడేటి విజయరాముడు భారతమ్మ దంపతులు పీటలమీద కూర్చోని కంఠమహేశ్వరుడికి పట్టువస్త్రాలు, పసుపు,కుంకుమ, గంధం, పూలు సమర్పించగా వేదపండితులు చల్లా రామశాస్త్రీ బృందంచే భక్తిశ్రద్దలతో రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, తిరుకళ్యాణం నిర్వహించారు. సాయంత్రం ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు నెత్తిన భూని మేళతాళాలు, డప్పు చప్పుడులు, పూనకాలతో పుర వీధుల గు ండా ఊరేగింపు బయలుదేరి బొడ్రాయితల్లిని దర్శించుకొని అచ్చటి నుండి కంఠమహేశ్వరస్వామి ఆలయానికి చేరుకొని స్వామివారికి, వనమైసమ్మ, ఏడుతాళ్ళ ఎల్లమ్మ, ముత్యాలమ్మ దేవతలకు ఘనంగా బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తండ్రి శివయ్య ఇంటిల్లిపాది కుటుంబాలను, పాడి, పశుసంపద పచ్చగా ఉండేటట్లు, గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో తోడేటి విజయరాముడు, మోత్కూరి సమ్మయ్య, సంఘం పెద్దలు తోడేటి శ్రీనివాస్, కత్తిసత్యం, తోడేటి సత్యనారాయణ, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, కందునూరి ఈశ్వరలింగం, బూర్ణరాము, కత్తి సురేష్, గన్నెబోయిన రాజుగౌడ్, తోడేటి కోటేష్, మండా వెంకన్నగౌడ్, కొత్తకొండ కుమారస్వామి, మండా రవిగౌడ్, తోడేటి నాగరాజు, నలమాస ఉప్పలయ్య, కత్తిదుర్గారావు, అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## కొడ్వటూరులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేకపూజలు

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్టం ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒక్కటైన కొడవటూరు సిద్దేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శివయ్యకు అభిషేకంచేసి అనంతరం సిద్దేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని శివయ్యను వేడుకున్నారు.

**– కురుమసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ**

బచ్చన్నపేట మండలం సిద్దులగుట్ట సిద్దేశ్వరస్వామి దేవాలయం వద్ద తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అనిత చే కురుమసంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. సిద్దిపేట జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి అందె నాని కురుమ రాష్ట్ర నాయకులు అందె బీరన్నా, జంగిల్ యాదగిరి, మీస సత్యనారాయణ, సూర్ణ శ్రీశైలం, కమల్ల అనిల్, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల వెంకన్న శ్వేత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య, సుర్ణ శ్రీశైలం, మండల కురుమ సంఘం నాయకులు అందె అశోక్, సూరన్న, శ్రీకాంత్, మీసా సత్యనారాయణ, పార్వతి, గొండ్ల శ్రీని వాస్, కడారి నవీన్ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

## పెండింగ్ స్కావెంజర్ల వేతనాలు చెల్లించాలి

*నెల్లికుదురు,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



పెండింగ్‌లో ఉన్న స్కావెంజర్ల వేతనాలు చెల్లించాలని స్కావెంజర్ల సంఘం జిల్లా కన్వీనర్ ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణ రాష్టంలో జూన్ నెల నుండి ప్రారంభమైన పాఠశాలల్లో పరిశుభ్రత కోసం నియామకం చేసిన కార్మికుల వేతనాలు సుమారు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, దీనితో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపద్యంలో ప్రభుత్వం స్పందించి తక్షణమే జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, చంద్రయ్య, రవి, వెంకన్న, యాకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

*చిన్నగూడూరు,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



మండలకేంద్రంతో పాటు మండలంలోని అనేక శివాలయాల్లో మహాశివరాత్రిని పురస్కరించుకొని తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించుకున్నారు. మండలకేంద్రంలోని రామలింగేశ్వర ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లి రామలింగేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. బుధవారం రాత్రి జరిగే రామలింగేశ్వరస్వామి కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ నిర్వహకులు కోరారు.

## రూ.25వేల విలువైన ముఖాభరణం అందచేత

*నెల్లికుదురు,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శివాలయంలోని రామలింగేశ్వర స్వామికి రూ. 25వేల విలువైన పంచలోహాలతో ముఖా ఆభరణంను మండల కేంద్రానికి చెందిన బొల్లం స్వప్నఈశ్వర్ దంపతులు అందచేసినట్లు ఆలయ పూజారులు వెల్కూచి వెంకన్న శర్మ, చంద్రప్రకాష్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ....ఈ దేవాలయంలో శివలింగం బ్రహ్మసూత్రంతో కలిగి ఉండటం వలన, ఈ శివాలయంలోని శివున్ని ఒక్కసారి దర్శించుకున్నట్లైయితే వేయ్యి దేవాలయాలను తిగిరి శివున్ని దర్శించుకున్న పుణ్యం కలుగుతుందనే ప్రత్యేకత ఉందని, ఈ క్రమంలో పురాతన కాలంనాటి మండల కేంద్రంలోని ఈ శివాలయం గ్రామప్రజలు, భక్తుల సహాకారంతో పక్కా భవనంతో సర్వాంగ సుందరంగా నూతన ఆలయం నిర్మాణం చేపట్టిన వేళ తమకు తోచిన విధంగా దేవదేవుడైన ఈశ్వరుని ముఖా ఆభరణంను పంచలోహాలతో ప్రత్యేకంగా తయారు చేయించిన రూ. 25వేల విలువైన స్వామికి వారి బహుకరించడం పట్ల తమ జన్మ ధన్యమైనట్లుగా భావిస్తున్నామన్నారు. పులి రామచంద్రు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# శివాలయానికి పోటెత్తిన భక్తజనం

*గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక సనాతన శివాలయానికి భక్తజనం పోటెత్తారు. ఆరోజు వేకువజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని శివపార్వతులను దర్శించుకొని శివలింగానికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో క్యూలైన్ ఏర్పాటు చేసారు. రోజంతా భక్తుల



సర్వదర్శనం కొనసాగింది. మరోవైపు ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో అర్చకులు గణపతి, రుద్రహోమాలు నిర్వహించారు. చిన్నపిల్లలు మొదలుకొని వృద్దుల వరకు పార్వతీ పరమేశ్వరులను దర్శించుకునేందుకు



క్యూలో నిలబడ్డారు. గుడిలో ఆదిదేవతల దర్శనానంతరం ప్రాంగణంలో నాగదేవతలను కూడా దర్శించుకొని పూజలు చేసారు. మధ్యాహ్న సమయంలో తీర్థప్రసాదాల వితరణ తర్వాత ఆలయ కమిటి చైర్మన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేసారు. ముందుజాగ్రత్త చర్యగా ఆలయం వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా మూడు రోజులుగా ఉత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. శివాలయం సమీపంలోని బద్దిపోచమ్మ ఆలయానికి కూడా భక్తులు క్యూ కట్టారు. ఇదిలా ఉండగా మండలంలోని వివిధ గ్రామాలలో కూడా మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకపల్లి, మట్టెవాడ, అప్పరాజుపల్లి, అయోధ్యాపురం తదితర గ్రామాల్లో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణోత్సవం జరిపారు.

# అర్హులకు అటవీ హక్కు పత్రాలు ఇప్పించాలి

*గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

మండలంలోని మట్టెవాడ ప్రాంతంలో అర్హులుగా ఉన్న పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇప్పించాలని ఆ గ్రామస్తులు పలువురు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యకు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు బుధవారం గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు హాజరైన పొదెం వీరయ్యకు కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వాసం వీరస్వామి ఆధ్వర్యంలో గ్రామస్తులు వినతిపత్రం అందజేసారు. గ్రామానికి చెందిన పోడు రైతులు కొందరికి ఇంతవరకు హక్కు పత్రాలు రాలేదని ఆయన ధృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం సాగు చేసుకుంటున్న పోడు భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, వారికి బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేసారు. మట్టెవాడ నుండి నేలవంచ వరకు పక్కారహదారి నిర్మాణం కొరకు అటవీశాఖ అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిని సానుకూలంగా స్పందించిన పొదెం వీరయ్య తమ సమస్యలకు సంబంధించి అక్కడి నుండే ఫోన్ ద్వారా డిఎఫ్ఓతో మాట్లాడినట్లు వీరస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్యను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వాసం సమ్మయ్య, అజ్మీర రమేష్, గుగ్గిళ్ల నర్సింహ, వాసం ఆనందకుమార్, రేగ వజ్జయ్య, ఎట్టి రాజు, అంగోత్ నరేష్ పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

*గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గూడూరులోని సనాతన శివాలయం ప్రాంగణంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం బుధవారం రాత్రి కన్నుల పండుగగా జరిగింది. మహాశివరాత్రి ని పురస్కరించుకొని ఈ ఆలయంలో మూడు రోజులుగా ఉత్సవాలు



నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కాదా బుధవారం ఉదయం నుండి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాయంత్రం ఈ ఆలయ సమీపంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా ఎదుర్కోళ్ల వేడుక నిర్వహించారు. అనంతరం అదే రాత్రి శివాలయంలోని కళ్యాణ మండపంలో ఆదిదేవతల కళ్యాణోత్సవం కమనీయంగా నిర్వహించారు. అర్చకుల వేదమంత్రాల మధ్య గణపతి పూజ మొదలు జీలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ఘట్టం వరకు అర్చకుల వేదమంత్రాల మధ్య వేడుక నేత్రానందంగా కొనసాగింది. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. కళ్యాణోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరభద్ర హెచ్చరికను అర్చకులు భక్తులను ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరి రవీందర్ రెడ్డి, ప్రతినిధులు పెసరి శివ, గాదె సాగర్, మల్లేష్, శేఖర్, శీను తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్‌స్టేషన్‌కు చేరుకున్న సిబ్బంది

*గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో గూడూరులో ఏర్పాటు చేసిన పోలింగ్‌స్టేషన్‌కు పోలింగ్ సిబ్బంది బుధవారం మధ్యాహ్నం చేరుకున్నారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఈనెల 27న పోలింగ్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మండలంలో మొత్తం 91 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా వారు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలోని ఒక గదిని పోలింగ్ కేంద్రంగా (పిఎస్‌నం.56) గుర్తించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు. కాగా ఈ పోలింగ్ కేంద్రానికి నియమించిన పోలింగ్ సిబ్బంది బ్యాలట్‌బాక్సులతో జిల్లా కేంద్రం నుండి బుధవారం మధ్యాహ్నామే చేరుకొని పోలింగ్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నారు. వారి వెంట స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.



# కొనసాగుతున్న ఉపాధిహామీ సోషల్ ఆడిట్

**మార్చి 4న ఓపెన్ ఫోరం**

*గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

మండలంలో జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి 15వ సమాజిక తనిఖీ ప్రక్రియ కొనసాగుతోంది. ఈనెల 23 నుండి గ్రామాలలో ఈ సోషల్ ఆడిట్ నిర్వహిస్తుండగా ఇది వచ్చే నెల 3 వరకు కొనసాగనుంది. మండలంలో 2023 ఎప్రిల్ నుండి 2024 మార్చి మాసాంతం వరకు సుమారు రూ. 9 కోట్లు వెచ్చించి చేపట్టిన ఉపాధిహామీ పనులకు సంబంధించి ఈ సామిజిక తనిఖీ కొనసాగుతున్నది. ఈ పనుల్లో ఎక్కువగా చెరువులు, కుంటల పూడికతీత, కాంటూరు కందకాల వంటి కూలీ పనులు జరిగినట్లు ఇంచార్జి ఎపిఓ బన్సీలాల్ తెలిపారు. ఈ పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ సిబ్బంది గ్రామాలలో తిరిగి రికార్డుల తనిఖీ చేపడుతున్నారన్నారు. నాలుగు దశలుగా నిర్వహించనున్న ఈ సమాజిక తనిఖీలో 11 మంది డిఆర్‌పిలు, 22 మంది విఎస్‌ఎలతో 11 బృందాలు పని చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే బుధవారం వరకు 17 గ్రామపంచాయతీల పరిధిలో తనిఖీలు జరిపి గ్రామసభలు నిర్వహించగా ఈనెల 27న దామరవంచ, చిన్నఎల్లాపురం, 28న ఎర్రకుంటతండా, గుండెంగ, చిర్రకుంటతండా, బ్రాహ్మణపల్లి, మార్చి 1న గోవిందాపురం, నాయకపల్లి, జగన్నాయకులగూడెం, వెంగంపేట, కోబల్‌తండా, 2న పడమటితండా, మదనాపురం, ఏపూరు, ఊట్ల, 3నగూడూరు, గాజులగట్టు, మట్టెవాడ, ఊట్ల, హనుమాన్‌తండా, దుబ్బగూడెం గ్రామాల్లో సమాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చివరగా 4న మండల పరిషత్ కార్యాలయంలో ఓపెన్ ఫోరం నిర్వహించనున్నారు.




# మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు

*కేసముద్రం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామంలో కొలువుదీరి ఉన్న శ్రీ



మల్లికార్జున స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయానికి వెళ్లి పలువురు స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం మండల ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ అల్లం రమ, ప్రాంతీయ అథారిటీ సభ్యుడు రావుల మురళి, బండారు దయాకర్, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, వెంకన్న, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, కొండ సురేష్, వెంకన్న, రాంబాబు, శేఖర్ రెడ్డి, అజిత్ రెడ్డి, రమేష్, అశోక్, శ్రీధర్, మహేష్, పవన్, కిషోర్, మహేష్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ కు అవార్డులు

*కేసముద్రం, ఫిబ్రవరి 26, ప్రభాతవా*

ర్తమహబూబాబాద్లో నిర్వహించిన రామసహాయం రీజియన్ మీట్ కార్యక్రమంలో కేసముద్రం లైన్స్ క్లబ్ కు 16 అవార్డులు వచ్చాయి. ఉత్తమ



క్లబ్, బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ సెక్రెటరీ, బెస్ట్ ట్రెజరర్, వరద బాధితుల సేవా అవార్డు, క్యాలెండర్ ఈవెంట్, కమిట్మెంట్ లయన్స్ అవార్డు తో పాటు బెస్ట్ బ్యానర్ ప్రెసెంటేషన్ అవార్డులువచ్చాయి. ఈ అవార్డులన్ని రీజియన్ చైర్మన్ వెంకట్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డాక్టర్ కే చంద్రశేఖర్, మామిడి అశోక్, రావుల నవీన్ రెడ్డి, లక్కాకుల సత్యనారాయణ, యర్నం శ్రీరాములు, చింత కరుణాకర్, బెజ్జం ప్రేమ్ కుమార్, మడిపెద్ది వెంకటేష్, సట్ల శివ భరత్, చామకూరి నరసయ్య, దాసరి అశోక్, గంజి వీరేందర్రెడ్డి, మారం సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

# పురుగులమందు తాగిన వ్యక్తి మృతి

*గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మండలంలోని కొల్లాపురం గ్రామానికి చెందిన పిట్టల వీరన్న(40) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. చేపలు పట్టుకొని జీవనం కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న వీరన్న తాను ఖరీదు చేసిన ట్రాలీ ఆటో కిస్తీ డబ్బులు కట్టే విషయంలో తలెత్తిన ఇబ్బందుల నేపథ్యంలో రెండు రోజుల క్రితం భార్య మందలించిందనందుకు మనస్తాపానికి గురై క్షణికావేశంలో తమ వ్యవసాయబావి వద్ద పురుగుల మందు తాగాడని, చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నేడు జరగనున్న ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నేడు జరుగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జరుగుతున్న పోలింగ్ మెటిరియల్ పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల శాసనమండలి




ఎన్నికల నిర్వహణలో ఓటర్లు స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా ఓటు హక్కు వినియోగానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయుల శాసనమండలి




ఎన్నికల్లో పురుషులు 215 మంది, మహిళా ఓటర్లు 114 మంది, మొత్తం 329 మంది ఓటు హక్కు వినియోగించు కోవడానికి భూపాలపల్లి, మొగుళ్లపల్లి, చిట్యాల, గణపురం, రేగొండ, టేకుమట్ల, కొత్తపల్లి ఘోరి లల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయుల పట్టభద్రులకు మహాదేవపూర్, మహాముత్తారం, మల్హర్ రావు, కాటారం, పలిమేల మండలాల్లో 5 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 64 మంది పురుషులు, 19 మంది మహిళలు మొత్తం 83 మంది ఓటు హక్కు విజియోగించుకోనున్నట్లు తెలిపారు. పట్టభద్రులకు సంబంధించి నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు 5 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహాదేవపూర్, మహా ముత్తారం, మల్హర్ రావు, కాటారం, పలిమేల మండలాల్లో ఏర్పాటు చేసిన ఈ పోలింగ్ కేంద్రాల్లో 1734 మంది పురుషులు, 749 మంది మహిళలు మొత్తం 2483 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. 27వ తేదీన పోలింగ్ ముగిసిన తదుపరి ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ మెటీరియల్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటు హక్కు కలిగిన పట్ట భద్రులు, ఉపాధ్యాయులు త మఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. నాలుగు రూట్లుగా విభజించి ప్రతి రూటుకు ఒ క లైజన్ అధికారి, రూటు అధికారులను నియమించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ విచారణ పూర్తిగా లోపభూయిష్టంగా ఉంది

**ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి**

**మొక్కజొన్న రైతులకు న్యాయం చేయకపోతే కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేస్తామన్న రైతులు..**

**బ్రాండ్ మొక్కజొన్న సాగుతో ఆర్థికంగా నష్టపోయామని సమావేశంలో రైతుల ఆవేదన..**

**ఏజెన్సీ ప్రాంత రైతులకు వ్యవసాయం చేయడం రాదని అధికారులను తప్పుత్రోవ పట్టిస్తున్న డీలర్ల మాటలపై కన్నెర్ర..**

**వ్యవసాయ మంత్రిని అడ్డు పెట్టుకొని చేస్తున్న ఆగడాలకు పార్టీల పెద్దలు అడ్డుకోవాలని వేడుకోలు...**

**సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తు న్నఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి...**

**కంపెనీ ఆర్గనైజర్ల బ్యాంక్ ఖాతాలను సీజ్ చేయాలని వినతి...**

ములుగు జిల్లా ప్రభాత వార్త



బహుళ జాతి విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలు ఒప్పంద వ్యవసాయం పేరుతో రైతులను దగా చేస్తున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహామూర్తి పాత్రికేయ సమావేశంలో రైతులను మోసం చేస్తున్న ఆర్గనైజర్లపై మండిపడ్డారు. వెంకటాపురం, వాజేడు మండలాల మొక్కజొన్న రైతులు వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంతి భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. బహుళ జాతి విత్తన కంపెనీల పేరుని అడ్డు పెట్టుకొని, నకిలీ బ్రాండ్ మొక్కజొన్న విత్తనాలతో తమని లక్షల రూపాయల మేరకు మోసం చేసినట్టు రైతులు పత్రికా ముఖంగా ఆవేదన వెళ్ళండించారు. తమ శ్రమను దోచు కుంటూ ఉన్నట్టు రైతులు తెలిపారు. తమ స్వార్థం కోసం నాసిరకం మొక్కజొన్న విత్తనాలు అంటగట్టిన ఆర్గనైజర్లకు రైతుల ఉసురు తగులుతుంది అని అన్నారు. బ్రాండ్ వ్యవసాయం అని మోసం చేసినట్టు తెలిపారు. కంపెనీలతో డీలర్లు ఒప్పందం చేసుకొని రైతులను కూలీలు మార్చినట్టు తెలిపారు. కంపెనీ నుండి వచ్చే ప్రయోజనాలను డీలర్లే హస్తంగతం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కంపెనీ అధిక ధర నిర్ణయిస్తే, డీలర్ దానిలో సగం కూడా ఇవ్వడం లేదన్నారు. ఆర్డిఓ విచారణ పూర్తిగా లోపభూయిష్టంగా ఉందన్నారు. రైతులను, కంపెనీ మేనేజర్లను, డీలర్లతో కలిపి విచారించక పోవడంలో ఏదో ఆంతర్యం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. డీలర్లు ఏజెన్సీ ప్రాంత రైతులకు వ్యవసాయం చేయడం రాదని అధికారులను తప్పుత్రోవ పట్టించడం పైన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చేనుకు చీడ పట్టినట్టు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గిరిజన, చిన్న కారు సన్న కారు రైతులకు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా వ్యాపార నిర్వహిస్తున్న డీలర్ల రూపంలో చీడ పట్టిందని అన్నారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారు క్షేత్రస్థాయిలో ఈ దందాపై దృష్టి సారించకపోవడంతో మూడు ఏళ్లుగా ఈ దందా అడ్డు అదుపు లేకుండా జరుగుతోందని అన్నారు. ఇటువంటి బడా వ్యాపారస్తుల బ్రాండ్ నకిలీ మొక్కజొన్న విత్తనాల దందాపై స్థానిక ఎమ్మెల్యే స్పందించక పోవడం పైన నర్సింహామూర్తి మండిపడ్డారు. అధికార ప్రతిపక్ష పార్టీలను అడ్డుపెట్టుకొని డీలర్ల కోట్ల రూపాయలు సంపాదించి రాజకీయ నాయకుల అవతారం ఎత్తుతున్నారని అన్నారు. కోట్ల రూపాయల మొక్కజొన్న కుంభ కోణంపైన ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించాలని రైతులు డిమాండ్ చేశారు. వ్యవసాయ మంత్రిని అడ్డు పెట్టుకొని చేస్తున్న ఆగడాలను పార్టీల పెద్దలు అడ్డుకోవాలని కోరినారు. వాజేడు వెంకటాపురం గ్రామాలకు చెందిన మొక్కజొన్న రైతులు పాల్గొన్నారు..

# కోట గుళ్ళకు పోటెత్తిన భక్తజనం

**తెల్లవారుజామున ప్రారంభమైన అభిషేకాలు, పూజలు**

**గణపేశ్వరునికి నందీశ్వరునికి రుద్రాభిషేకం**

**కొనసాగిన భక్తుల రద్దీ**

**ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఓఎస్ డి కిషన్ , డి.ఎస్.పి సంపత్ రావు సీఐ నరేష్ కుమార్ గణపురం ఎస్ఐ అశోక్**

గణపురం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళకు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి పోటెత్తారు.



తెల్లవారుజామున గణపతి పూజ, అఖండ దీపారాధన తోరణ బంధనం కార్యక్రమాన్ని అర్చకులు గంగాధర్, నాగరాజు, శంకర్ లు నిర్వహిం చారు. అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ఓఎస్ డి బోనాల కిషన్ దంపతులు , డి.ఎస్.పి సంపత్ రావు దంపతులు భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ దంపతులు అభిషేకంలో పాల్గొన్నారు. శివరాత్రి జాగరణ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**




మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:

నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బుధవారం స్థానిక ఫాతిమా హైస్కూల్లో జిల్లాలోని 16కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. బుధవారం ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కలెక్టర్ వెంట అధనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి, ఆర్డివోలు కృష్ణవేణి, గణేష్, ఎన్నికల నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారులు ఉన్నారు.

**-మండలాల వారిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు:**

**మహబూబాబాద్ డివిజన్‌లో**

మహబూబాబాద్ మండలంలో 398, కురవిలో 68, కేసముద్రంలో 78, డోర్నకల్‌లో 58, గూడూరులో 90, కొత్తగూడలో 113, గంగారంలో 39, బయ్యారంలో 85, గార్లలో 157మంది ఓటర్లు ఉన్నారు.

**తొర్రూరు డివిజన్‌లో:**

చిన్నగూడూరులో 15, దంతాలపల్లిలో 41, తొర్రూరులో 314, నెల్లికుదరులో 45, మరిపెడలో 91, నర్సింహులపేటలో 32, పెద్దవంగరలో 34మంది ఓటర్లు ఉన్నారు.

మొత్తంగా మహబూబాబాద్ జిల్లాలో 1658మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారు. కాగా మహబూబాబాద్‌లో నేడు స్థానిక ప్రభుత్వ బాలుర కళాశాలలో ఉదయం ఎన్నికలు జరుగనున్నాయి.